RNI APTEL/2010/36743

www.bharathasakthi.com



# భారత శక్తి ®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN

Published from Vijayawada, Kadapa, Hyderabad,Guntur, Kurnool, Khammam, & Warangal



సంపుటి: 18 సంచిక: 202 విజయవాడ, శుక్రవారం, 13 జూన్ 2025 పేజీలు: 8 వెల: 1.00

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో

# 242 మంది మృతి



అహ్మదాబాద్: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఇవాళ జరిగిన విమాన ప్రమాదం(లో 242 మంది మరణించారు. విమానాశ్రయం నుంచి టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాల్లోనే ఆ విమానం కూలింది. ప్రమాదం నుంచి ఎవరూ బ్రతికినట్లు లేరని అహ్మదాబాద్ పోలీసు కమీషనర్ జీఎస్ మాలిక్ తెలిపారు. అంతర్జాతీయ మీడియా సంస్థ ద అసోసియేటెడ్ ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు. రెసిడెన్షియల్ ప్రాంతంలో విమానం కూలడం వల్ల అదనంగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన చెప్పారు. అయితే బోయింగ్ డ్రీమ్‌లైనర్ ప్రమాదం వల్ల మొత్తం ఎంత మంది చనిపోయారన్న విషయాన్ని ఇప్పుడే చెప్పలేమని, దానిపై త్వరలో ప్రకటన చేస్తామన్నారు.

ప్రమాద సమయంలో విమానంలో 232 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది ఉన్నారు. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటీష్ జాతీయులు, ఏడు మంది పోర్చుగీస్, ఓ కెనడా దేశస్థుడు ఉన్నారు. అహ్మదాబాద్‌లోని



మేఘనీనగర్ ఏరియాలో ఉన్న దార్‌పుర్‌లో విమానం కూలింది. ఎమర్జెన్సీ బృందాలు ఆ ప్రాంతానికి హుటాహుటిన చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. ఏ కారణం చేత ప్రమాదం జరిగిందో అధికారులు ఇంకా నిర్ధారించలేదు.

ఆ విమానంలో ప్రయాణిస్తున్న మాజీ సీఎం విజయ్ రూపానీ మృతిచెందినట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది.

## 'తల్లికి వందనం'.. 67 లక్షల మందికి

# రూ.10,091కోట్లు: సీఎం చంద్రబాబు

అమరావతి: ఎన్డీయే కూటమికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని ఏపీ సీఎం చంద్రబాబు ( అన్నారు. కూటమి పాలనకు నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేశ్‌తో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' అమలు చేస్తున్నామని చెప్పారు.

"సంపద సృష్టిస్తాం.. ఆదాయాన్ని పెంచుతామని ముందే చెప్పాం. పెంచిన ఆదాయాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నాం. 'తల్లికి వందనం' పథకం 67 లక్షల మంది విద్యార్థులకు వర్తింపజేస్తున్నాం. దీనికోసం రూ.10,091 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వెళ్తుంది. గతంలో 'అమ్మఒడి'కి ఉన్న మార్గదర్శకాలే కొనసాగిస్తున్నాం. అయితే అప్పట్లో ఒకరికి మాత్రమే ఇస్తే.. ఇప్పుడు ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' ఇస్తున్నాం.

గత ప్రభుత్వం 42,61,965 మందికి ఇస్తే.. వేం 67,27,164 మందికి వర్తింపజేశాం. అప్పటితో పోలిస్తే అదనంగా 24,65,199 మందికి ఇస్తున్నాం. అప్పుడు రూ.5,540 కోట్లు కేటాయిస్తే.. ఇప్పుడు రూ.8,745 కోట్లు ఖర్చు చేస్తున్నాం. రూ.3,205 కోట్లు అదనంగా ఇస్తున్నాం. తల్లి లేకపోతే తండ్రి



లేదా సంరక్షకుడి ఖాతాలో జమచేస్తాం. అనాథలకు జిల్లా కలెక్టర్ నిర్ధరించిన ప్రకారం వారి ఖాతాల్లో వేస్తాం. తల్లికి వందనం జాబితాలను గ్రామ,వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచుతాం. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సరిదిద్ది సహాయం అందిస్తాం. దానికోసం జూన్ 26 వరకు ఫిర్యాదులు స్వీకరించి 30న తుది జాబితాను ప్రకటిస్తాం" అని చంద్రబాబు తెలిపారు.

## విమాన ప్రమాదం..

# విజయోత్సవసభ వాయిదా

అమరావతి, జూన్ 12: అహ్మదాబాద్ విమాన ప్రమాదం నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం (కీలక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా నిర్వహించ తలపెట్టిన విజయోత్సవ సభను రేపటికి (శుక్రవారం) వాయిదా వేసింది. అహ్మదాబాద్ విమాన ప్రమాదం కారణంగా సభను వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

మరోవైపు అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. విమాన ప్రమాదంలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు మృతి చెందడంపై విచారం వ్యక్తం చేశారు. ఘోర దుర్ఘటన నేపథ్యంలో ప్రభుత్వం ఈరోజు (గురువారం) సాయంత్రం తలపెట్టిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు.

కాగా.. అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాద సమయంలో విమానంలో ప్రయాణికులు, సిబ్బంది కలిసి మొత్తం 242 మంది ఉన్నారు. ఈ ప్రమాదంలో మొత్తం 242 మంది మరణించారు. ప్రస్తుతం ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇక ఈ విమానంలో ప్రయాణిస్తున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్ రుపానీ కూడా మరణించారు. లండన్‌లో ఉన్న కుమార్తె వద్దకు వెళ్తుండగా విమాన ప్రమాదంలో విజయ్ రూపానీ ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై ప్రధాని మోదీ సహా రాజకీయ ప్రముఖులు విచారం వ్యక్తం చేస్తూ ట్వీట్లు చేశారు.

## అహ్మదాబాద్ దుర్ఘటన ..

# ఏపీలో కూటమి ప్రభుత్వం వేడుక వాయిదా

అమరావతి: అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఈరోజు సాయంత్రం తలపెట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి గురువారం నాటికి ఏడాది పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్' పేరుతో రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం ఉత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. గుంటూరు జిల్లా అమరావతిలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం ఏం సాధించింది, రాబోయే నాలుగేళ్లలో ఎలాంటి లక్ష్యాలు సాధించాలనుకుంటోంది, ఏ విజన్‌తో అడుగులు ముందుకు వేయనుందన్న అంశాలు ప్రజలకు వివరించేలా ఈ కార్యక్రమం రూపొందించారు. సుపరిపాలన, సమ్మిళిత వృద్ధికి పునరంకితం అయ్యేలా ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు.

రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు, ఎమ్మెల్యేలు,



ఎమ్మెల్సీలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, స్వర్ణాంధ్ర విజన్ కార్యాచరణ ప్రణాళిక జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి సభ్యులు, సచివాలయంలోని కీలక అధికారులను ఆహ్వానించారు. ఇవాళ మధ్యాహ్నం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర విమన ప్రమాదం జరగడంతో ఈ కార్యక్రమం వాయిదా పడింది.

## అహ్మదాబాద్‌కు హుటాహుటిన బయల్దేరిన

## రామ్మోహన్‌నాయుడు



విజయవాడ: అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కూలిన నేపథ్యంలో పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అక్కడికి బయల్దేరారు. అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకుని హుటాహుటిన విజయవాడ నుంచి ఆయన బయల్దేరి వెళ్లారు. ఈ ఘటనపై డీజీసీఏ, ఎయిరిండియా, ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో కేంద్రమంత్రి సంప్రదింపులు జరుపుతున్నారు. అహ్మదాబాద్ దుర్ఘటన దిగ్భ్రాంతి కలిగించిందని రామ్మోహన్‌నాయుడు అన్నారు. ప్రమాదంపై వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. సహాయక బృందాలు ఇప్పటికే ఘటనాస్థలిలో ఉన్నట్లు తెలిపారు.

## పరీక్షలు మొదలయ్యాయి ఆపలేం..

# డీఎస్సీపై సుప్రీం

అమరావతి, జూన్ 12: ఏపీలో మెగా డీఎస్సీ ( పరీక్షల నిలిపివేతకు సుప్రీం కోర్టు (నిరాకరించింది. మెగా డీఎస్సీ పరీక్షలపై స్టే ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణకు సుప్రీం విముఖత చూపించింది. ఈ కేసులో ఏపీ హైకోర్ట్‌ను ( ఆశ్రయించాలని పిటిషనర్‌కు ధర్మాసనం సూచించింది. జూన్ 16 నుంచి హైకోర్టు పునః ప్రారంభమైన తరువాత అక్కడే పిటిషన్ ప్రశ్నించగా.. ఏపీ హైకోర్టుకు సెలవులు ఉన్నాయని అందుకే అదనపు పత్రాలతో సుప్రీం కోర్టును ఆశ్రయించినట్లు పిటిషనర్ తరపు న్యాయవాది తెలిపారు. జూన్ 16న ఏపీ హైకోర్టు తిరిగి ప్రారంభమవుతుందని అవసరమైతే అక్కడే పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీం స్పష్టం చేసింది

ఏపీలో ప్రభుత్వ పాఠశాలల్లో 16,347 బోధనా పోస్టులను



దాఖలు చేయాలని సుప్రీం తెలిపింది. మెగా డీఎస్సీ ఇప్పటికే ప్రారంభమైనందున వాటిని నిలిపివేయలేమని జస్టిస్ పీకే మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం తేల్చిచెప్పింది.

పరీక్షలు ప్రారంభమైన తరువాత మధ్యలో ఎలా ఆపేస్తామని జస్టిస్ మన్మోహన్ అన్నారు. ఏపీ ప్రభుత్వం తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనల్లో.. మెగా డీఎస్సీ పరీక్షకు లక్షలాది మంది ఆశావాహులు ఇప్పటికే హాజరయ్యారని, పరీక్షలు జరుగుతున్నాయని, ఈ దశలో వీటిని నిలిపివేస్తే చాలా మందికి అన్యాయం చేసినట్లు అవుతుందని, వారి ప్రాథమిక హక్కులను హరించినట్లు అవుందని చెప్పారు. ఏపీ హైకోర్టును పిటిషనర్ ఎందుకు ఆశ్రయించలేదని జస్టిస్ పీకే మిశ్రా భర్తీ చేసేందుకు మెగా డీఎస్సీని ఏర్పాటు చేశారు. దాదాపు 5.72 లక్షల మంది అభ్యర్థులు నెల రోజు పాటు ఈ పరీక్షలను రాయనున్నారని.. ఈ దశలో పరీక్షలను నిలిపివేయడం సాధ్యంకాదని సుప్రీం కోర్టు చెప్పింది. అయితే ఈ ప్రక్రియ అంతా ఏకపక్షంగా జరుగుతోందని, పారదర్శకంగా లేదని.. అందుకే భారత రాజ్యాంగం కింద ఆర్టికల్ 14, 15 ప్రకారం హక్కులను ఉల్లంఘిస్తుందని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. ఏది ఏమైనా జూన్ 16న ప్రారంభంకానున్న ఏపీ హైకోర్టులోనే పిటిషన్ దాఖలు చేసుకోవాలని.. ఇప్పుడు మెగా డీఎస్సీని నిలిపివేయడం సాధ్యం కాదంటూ స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

## విమర్శలకు కేంద్రబిందువుగా ట్రంప్ పాలనా విధానాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనా విధానాలు మరోసారి విమర్శలకు కేంద్రబిందువుగా మారాయి. ప్రభుత్వ యంత్రాంగాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ, తనకు వ్యతిరేకమైన వారిని లక్ష్యంగా చేసుకుంటున్నారన్న ఆరోపణలు ట్రంప్‌పై బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో ఆయన విభేదాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ట్రంప్ వ్యక్తిగత రాగద్వేషాలను పాలనా విధానంగా మలచుకుంటున్నారని, ఇది అమెరికా ప్రజాస్వామ్యానికి ముప్పు తెచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య సంబంధాలు ఒకప్పుడు ఆహ్లాదకరంగా ఉండేవి. 2016 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం తర్వాత, మస్క్ ఆయన ఆర్థిక సలహా మండలిలో చేరారు. అయితే, పారిస్ ఒప్పందం నుంచి అమెరికా వైదొలగడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ మస్క్ ఆ పదవికి రాజీనామా చేశారు. 2022లో ట్రంప్ రాజకీయ జీవితం నుంచి తప్పుకోవాలని మస్క్ సూచించినప్పటికీ, 2024 ఎన్నికల్లో రిపబ్లికన్ల విజయం కోసం 25 కోట్ల డాలర్లు విరాళంగా ఇచ్చి ట్రంప్‌కు మద్దతు పలికారు. అయినప్పటికీ, వ్యాపార, రాజకీయ అవసరాలతో ప్రారంభమైన ఈ బంధం ఇప్పుడు విడిపోయే దశకు చేరింది. ట్రంప్, మస్క్ సంస్థలకు ఇచ్చిన ప్రభుత్వ రాయితీలు, కాంట్రాక్టులను రద్దు చేస్తానని బెదిరించడం ఈ విభేదాలను మరింత తీవ్రతరం చేసిందిమస్క్ నేతృత్వంలోని స్పేస్‌ఎక్స్, అమెరికా అంతరిక్ష పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తోంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వ్యోమగాములను, ఆహారం, పరికరాలను తరలించేందుకు స్పేస్‌ఎక్స్ యొక్క డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్‌పై నాసా ఎక్కువగా ఆధారపడుతోంది. గత ఎనిమిదేళ్లలో స్పేస్‌ఎక్స్‌కు 2,000 కోట్ల డాలర్లకు పైగా ప్రభుత్వ కాంట్రాక్టులు లభించాయి. ట్రంప్ ఈ కాంట్రాక్టులను రద్దు చేస్తే, అమెరికా అంతరిక్ష పరిశోధనలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మస్క్ ఒకవైపు ఈ సేవలను ఉపసంహరించే హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, తర్వాత వెనక్కి తగ్గారు, దీనివల్ల ఈ వివాదం మరింత జటిలమైంది. ట్రంప్, మస్క్ మధ్య విభేదాలకు మరో కారణం హరిత ఇంధన విధానాలు. విద్యుత్ వాహనాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నిధులను కుదించేందుకు ట్రంప్ సర్కారు ప్రతిపాదించిన బిల్లును మస్క్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. టెస్లా ద్వారా విద్యుత్ వాహన రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మస్క్, ఈ విధానాలు తన వ్యాపార లక్ష్యాలకు విఘాతం కలిగిస్తాయని భావిస్తున్నారు. ఈ విషయంలో ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు ఆయన సన్నిహితులకు సైతం ఆమోదయోగ్యంగా లేవని స్పష్టమవుతోంది. ట్రంప్ ఏకపక్ష విధానాలు, వ్యక్తిగత రాగద్వేషాలను పాలనలో ప్రతిబింబించే తీరు అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయ సంబంధాల్లో అనిశ్చితిని సృష్టిస్తూ, దేశ ఆర్థిక, విజ్ఞాన రంగాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ట్రంప్ ధోరణులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయని, ఇది అమెరికా రాజకీయ వ్యవస్థలో సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు కేవలం వ్యక్తిగత గొడవలుగా మాత్రమే కాక, అమెరికా పాలనా విధానాలు, అంతర్జాతీయ సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే సమస్యగా మారాయి. అధికారాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ధోరణి, ప్రజాస్వామ్య విలువలను బలహీనపరిచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వివాదం అమెరికా రాజకీయ, ఆర్థిక భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపనుందో చూడాల్సి ఉంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపు కోసం తీవ్రంగా శ్రమించినవారిలో ఎలాన్ మస్క్ ఒకరు. అందుకే రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయనను డోజ్ కు చీఫ్‌గా నియమించారు. కానీ ప్రభుత్వ ఖర్చులపై ఇరువురి మధ్య అభిప్రాయ భేదాల కారణంగా మస్క్ పదవి నుంచి ఇటీవలే వైదొలిగారు. తాను సూచనలు చేస్తుంటే.. మంత్రులు నిర్ణయాలు తీసుకుంటారని అసహనం వ్యక్తం చేశారు. ఇంతలోనే మస్క్ చేసిన ట్వీట్ సంచలనంగా మారింది. జెఫ్రీ ఎపిస్టీన్ సెక్స్ కుంభకోణంలో ట్రంప్ పేరు ఉందని ఆరోపించిన మస్క్.. ఎలాంటి ఆధారాలు చూపలేదు. తరువాత ఆ ట్వీట్లను తొలగించారు. ఈ ఆరోపణలపై ట్రంప్ స్పందిస్తూ. "ఇది పాత విషయం. ఎపిస్టీన్ లాయర్ కూడా నాకు సంబంధం లేదని ప్రకటించారు' అని అన్నారు. కేవలం తనకు ఎపిస్టీన్‌తో పరిచయం మాత్రమే ఉందని, తాను అతడితో కలిసి ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాలుపంచుకోలేదని ట్రంప్ కొట్టిపారేశారు.

# ఏడాదిలో ఎంతో పరిణితి

విజయవాడ, జూన్ 12

నారా లోకేష్ అంటే ఒక వ్యక్తి కాదు.. శక్తి అంటున్నారు రాజకీయ ప్రత్యర్థులు. మొన్నటి వరకు రాజకీయాల తెలియవు.. సమర్ధుడు కాదు అంటూ ముద్ర వేసే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు ఏం రాజకీయాలు చేస్తున్నారు రా అంటూ ప్రత్యర్థుల సైతం ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు నారా లోకేష్. ఏపీ భవిష్యత్తుతో ముడిపడిన నాయకుడు నారా లోకేష్. ఇంతింతై వటుదింతై అన్నట్టు నారా లోకేష్ తనను తాను ఆవిష్కరించుకున్నారు. ఇబ్బందులతోపాటు చిక్కుముళ్లను అధిగమించి భావి నాయకుడిగా ఏపీ రాజకీయాల్లో తనదైన ముద్ర చాటుకున్నారు. నియంతృత్వాన్ని, నిర్బంధాలను దాటుకొని తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. రాష్ట్ర మంత్రిగా, తెలుగుదేశం పార్టీని నడిపించే సైనికుడిగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. టిడిపిని నడిపించే భావి నాయకుడిగా పార్టీలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకోగలిగారు. ప్రభుత్వంలో సైతం కీలక పాత్ర పోషిస్తూ.. ప్రజలకు సుపరిపాలన అందిస్తూ.. నిజమైన నాయకుడు ఇలా ఉండాలి అనే మాదిరిగా ప్రత్యర్థుల నుంచి సైతం అభినందనలు అందుకున్న నేత నారా లోకేష్. నారా లోకేష్ అంటే ఒక వ్యక్తి కాదు.. శక్తి అంటున్నారు రాజకీయ ప్రత్యర్థులు. మొన్నటి వరకు రాజకీయాలు తెలియవు.. సమర్ధుడు కాదు అంటూ ముద్ర వేసే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు ఏం రాజకీయాలు చేస్తున్నారు రా అంటూ ప్రత్యర్థుల సైతం ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు నారా లోకేష్. ప్రస్తుతం రెడ్ బుక్ క్రియేటర్ గా ప్రతిపక్ష పార్టీలకు బ్రాండ్ అంబాసిడర్ గా మారిపోయారు లోకేష్. లోకేష్ 1.0 ఒక ఎత్తు.. 2.0 అన్నది మరో ఎత్తు అన్నట్టు విశ్వరూపం చూపిస్తున్నారు. ఈ రోజున ఆయన పార్టీలో ప్రభుత్వంలో తనదైన ముద్ర వేసుకున్నారు. తండ్రి చంద్రబాబును అనుసరిస్తూనే పాలిటిక్స్ లో తనకంటూ ఒక కొత్త వరవడిని సృష్టించుకున్నారు. తండ్రి ఐటి అంటే కుమారుడు వాట్సాప్ గవర్నెన్స్ ని తెచ్చారు. ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. నారా లోకేష్ ను నిశితంగా పరిశీలిస్తే ఆయన మెచ్యూరిటీ లెవెల్స్ గణనీయంగా పెరిగాయి అని ఒప్పుకోక తప్పని పరిస్థితి. ఆయన ప్రభుత్వ మంత్రిత్వ శాఖల పట్ల పూర్తి అవగాహనతో ఉన్నారు. లోకేష్ ప్రసంగాలు కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. అందుకే తెలుగుదేశంలో భావి నాయకుడిగా లోకేష్ కీర్తించబడుతున్నారు. లోకేష్ ఇంటా గెలిచారు.. రచ్చ కూడా గెలుస్తున్నారు. అటు బిజెపి అగ్రనాయకత్వం సైతం లోకేష్ విషయంలో సానుకూలత ప్రదర్శిస్తోంది. ఏ నోటితో అయితే లోకేష్ వారసత్వ రాజకీయం పై మాట్లాడారో.. అదే నరేంద్ర మోడీ ప్రత్యేకంగా విందుకు పిలిచారంటే లోకేష్ పరిమితి ఏ స్థాయిలో పెరిగిందో గుర్తుచేసుకోవాలి. ఒక్కమాటలో చెప్పాలంటే లోకేష్ టిడిపి భావి నాయకుడు. అందులో ఎంతవరకు అనుమానం లేదు. కానీ ఆయన కూటమిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న తీరు మాత్రం అభినందనలు అందుకుంటుంది.

# కమలం క్యాడర్ లో నిరుత్సాహం

## నమ్ముకున్న వాళ్లకు రాని పదవులు

విజయవాడ, జూన్ 12, (న్యూస్ పల్స్)

ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు పురంధ్రీశ్వరిపై వత్తిడి పెరుగుతున్నట్లుంది. ఒకవైపు కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ బీజేపీ నేతలకు అన్యాయం చేస్తుందన్నది పార్టీలో అందరి నోటా వినిపిస్తున్న మాట. కేంద్ర నాయకత్వంపైనా, ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబుపైన వత్తిడి తెచ్చి ఎక్కువ పదవులను రాబట్టుకునేలా ప్రయత్నించడంలో పురంధ్రీశ్వరి విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పురంధ్రీశ్వరి పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలను చేపట్టిన తర్వాత మొన్నటి ఎన్నికల్లోనూ తక్కువ స్థానాలను పొత్తులో భాగంగా తీసుకున్నారని, అదే సమయంలో నామినేటెడ్ పదవుల విషయంలోనూ అన్యాయం చేస్తున్నా పెదవి విప్పడం లేదని కొందరు నేతలు అంటున్నారు. బీజేపీకి కేటాయించిన నాలుగైదు పోస్టుల్లోనూ తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చి బీజేపీలో చేరిన వాళ్లకు మాత్రమే నామినేటెడ్ పదవులు దక్కుతున్నాయని, బీజేపీలో తొలి నుంచి ఉన్నవారికి, పార్టీలో సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న వారికి పదవులు ఇప్పించుకోవడంలో చిన్నమ్మ ఫెయిల్ అయ్యారని సొంత పార్టీ నేతలేఅంటున్నారు. సామాజికవర్గం కోణంలో కూడా పదవుల పంపిణీ బీజేపీకి కేటాయించిన విషయంలో జరగలేదని అంటున్నారు. రాజ్యసభ, ఎమ్మెల్సీ పదవుల విషయంలో కేంద్రపార్టీ నాయకత్వం తొలి నుంచి పార్టీలో ఉన్నవారికి పదవులు ఇస్తుంటే, నామినేటెడ్ పదవులు మాత్రం ఇతరపార్టీల నుంచి వచ్చిన వారికి ఇవ్వడమేంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తన ప్రమేయం ఏమీ లేదని... పురంధ్రీశ్వరి అయితే నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలోనూ తన ప్రమేయం ఏమీ లేదని చెబుతున్నారు. కేవలం కేంద్ర నాయకత్వం సూచనల మేరకే అన్ని పదవుల భర్తీ జరుగుతుందని చెబుతున్నారు. పురంధ్రీశ్వరి రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ తన ప్రమేయం లేకుండానే నేరుగా టీడీపీ నాయకత్వం కేంద్రంలోని పెద్దలతో మాట్లాడి పదవులను భర్తీ చేస్తున్నారని అంటున్నారు. బీజేపీ నాయకులు మాత్రం తమకు పదవులు దక్కకపోవడానికి కారణం పురంధ్రీశ్వరిమెతకవైఖరి అని చెబుతున్నారు. పట్టుబట్టే నైజం లేకపోవడం వల్లనే చాలా పదవులు తమకు రాకుండా కోల్పోవాల్సి వస్తుందని, ఇకనైనా త్వరలో బర్తీ కానున్న పోస్టుల్లో బీజేపీ నేతలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని చిన్నమ్మపై వత్తిడి తెచ్చేందుకు కొందరు నేతలు సిద్ధమవుతున్నారు.

# యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు..

## కేంద్రం సంచలన ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 12,

దేశవ్యాప్తంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపుల వినియోగం రోజురోగు పెరుగుతోంది. చిన్న కిరాణా దుకాణం నుంచి పెద్ద వ్యాపార సంస్థల వరకు యూపీఐ ద్వారా లావాదేవీలు సర్వసాధారణమయ్యాయి. ప్రస్తుతం ఈ చెల్లింపులపై ఎటువంటి ఛార్జీలు లేనప్పటికీ, త్వరలో మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) ఛార్జీలను విధించేందుకు కేంద్రం యోచిస్తోందన్న వార్తలు ఆంగ్ల మీడియాలో వచ్చాయి. అయితే, ఈ వార్తలను కేంద్రం క్లారిటీ ఇచ్చింది. యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీలు విధించే ప్రతిపాదనలు పూర్తిగా ఊహాగానాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ ప్రచారం తప్పుదోవ పట్టించేలా ఉందని, పౌరుల్లో అనవసర ఆందోళనలకు కారణమవుతుందని ఎక్స్‌లో ఒక ప్రకటనలో తెలిపింది. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని పునరుద్ఘాటించిందిఅధిక విలువైన యూపీఐ లావాదేవీల నిర్వహణకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో, రూ. 3 వేలకు పైబడిన లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీలను విధించేందుకు కేంద్రం చర్చలు జరుపుతోందని, బ్యాంకులు, ఎన్‌పీసీఐ, ఫిన్‌టెక్ సంస్థలతో సంప్రదింపుల తర్వాత ఒకటి లేదా రెండు నెలల్లో నిర్ణయం తీసుకోవచ్చని వార్తలు వచ్చాయి. అయితే, ఈ వార్తలను కేంద్రం నిరాధారమైనవిగా కొట్టిపారేసింది. 2022 వరకు యూపీఐ ఆధారిత చెల్లింపుల ప్రాసెసింగ్ కోసం వ్యాపారులు బ్యాంకులకు ఒక శాతం లోపు ఎండీఆర్ ఛార్జీలు చెల్లించేవారు. అయితే, డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు కేంద్రం 2022లో ఈ ఛార్జీలను తొలగించింది. అప్పటి నుంచి ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలకు కేంద్రం సబ్సిడీలు అందిస్తోంది. ఒకవేళ ఎండీఆర్ ఛార్జీలు తిరిగి విధించినా, అవి వ్యాపారులపైనే ఉంటాయి, యూజర్లపై కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. యూపీఐ వినియోగదారుల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయరని స్పష్టమైంది. యూపీఐ లావాదేవీలపై ఛార్జీల విధానంపై వచ్చిన ఊహాగానాలను కేంద్రం ఖండించడంతో ఈ అంశంపై స్పష్టత వచ్చింది. డిజిటల్ చెల్లింపులను మరింత ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని, యూజర్లకు ఎటువంటి ఆర్థిక భారం ఉండబోదని నిర్ధారించింది.

# 16 గజాల్లో 3 అంతస్తులా..కూల్చేయండి

ఏలూరు, జూన్ 12,

16 గజాల స్థలంలో మూడంతస్తుల భవనం నిర్మిస్తుండటం పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులో చర్చనీయాంశమైంది. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి వెళ్లినప్పుడు ఈ నిర్మాణం చూసి ఆశ్చర్యపోయారు. అనుమతులు లేకుండా కడుతున్నారని తెలుసుకుని వెంటనే కూల్చివేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. తక్కువ స్థలంలో ఇంత పెద్ద నిర్మాణం ఎంతవరకు సురక్షితమని ప్రజలు అనుకుంటున్నారు. 16 గజాల స్థలంలో మూడు అంతస్తుల భవనం కట్టడం సాధ్యమా.. నో డౌట్ అసాధ్యమనే సమాధానం వస్తుంది. కానీ ఓ వ్యక్తి మాత్రం 16 గజాల స్థలంలో మూడంస్తుల భవనాన్ని నిర్మించాడు. ఏం జరిగిందని ఆరా తీస్తే ఆసక్తికర విషయాలు తెలిశాయి.. ఈ భవనం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ప్రాతినిధ్యం వహిస్తున్న పశ్చిమగోదావర జిల్లా ఉండి నియోజకవర్గంలో నిర్మించడం విశేషం. పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులో 16 గజాల స్థలంలో ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు.. దీనిని చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి ఆ ప్రాంతానికి వెళ్లారు.. ఈ భవనాన్ని చూసి షాకయ్యారు. అనుమతులు లేకుండా కడుతున్నారని తెలుసుకుని పంచాయతీ కార్యదర్శిని వెంటనే కూల్చివేయాలని ఆదేశించారు. పాలకోడేరు మంగయ్య చెరువు సమీపంలో చిన్న స్థలంలో ఈ భవనం కడుతుండటం చర్చనీయాంశమైంది. రోడ్డు పక్కన స్థలం ఉండటంతో చాలామంది ఆసక్తిగా చూస్తున్నారు. ఈ క్రమంలోనే రఘురామ కంటపడింది. స్థానికులు అనుమతులు తీసుకోలేదని చెప్పడంతో డిప్యూటీ స్పీకర్ సీరియస్ అయ్యారు. పంచాయతీ కార్యదర్శిని పిలిచి.. ఆ భవనాన్ని అనుమతి లేకుండా నిర్మిస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.. ఆ భవనాన్ని కూల్చివేయాలని ఆదేశించారు. దీంతో ఈ భవనం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అంత తక్కువ స్థలంలో మూడు అంతస్తులు నిర్మించడం అంత సేఫ్ కాదంటున్నారు. హైదరాబాద్‌లో కూడా ఓ వ్యక్తి 8 గజాల్లో రెండు అంతస్తుల భవనాన్ని నిర్మించి అందరికి షాకిచ్చాడు. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం కుంట్లూరులో ఒక వ్యక్తి తన స్థలాన్ని ప్లాట్లుగా అమ్మారు. అందులో 8.8 గజాల స్థలం మిగిలింది.. ఆ స్థలంలో రెండు అంతస్తుల ఇల్లు కట్టి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇది ఒక ప్రహరీలా కనిపిస్తున్నా, రెండంతస్తుల ఇల్లు. ఆ స్థలం ముందు భాగంలో 6 అడుగులు, వెనుకకు వెళ్లేసరికి 2 అడుగులు వెడల్పు ఉంది. పొడవు మాత్రం 20 అడుగులు ఉంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో చిన్న ఆఫీసును, పైన బాత్రూమ్ అటాచ్ చేసిన రూమ్‌ను అద్దెకు ఇచ్చాడు. ఇలా ప్రతి గజాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

# వన్ ఇయర్ లో ఏం చేశారంటే...

విజయవాడ, జూన్ 12

ఏపీలో కూటమి అధికారంలోకి రాగానే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ఫోకస్ పెట్టింది.. రాజధాని అమరావతి, పోలవరం, రోడ్లకు మరమ్మతులతో పాటుగా సూపర్ సిక్స్‌లో భాగంగా వరుసగా పథకాలను అమలు చేస్తోంది. పింఛన్ డబ్బుల్ని రూ.4వేలకు పెంచారు.. డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి నిర్ణయాలు తీసుకున్నారు. పంచాయతీలకు నిధులు, గ్రామాల్లో రోడ్లు, రైతులకు సాయం, ఉద్యోగాల భర్తీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. రాజధాని అమరావతి పనులు మళ్లీ మొదలయ్యాయి.. పోలవరం ప్రాజెక్టుకు మళ్లీ పనులు మొదలయ్యాయి. కూటమి ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి రూ. 990 కోట్ల నిధులు ఇచ్చింది. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే 4 వేల కిలోమీటర్ల రోడ్లు వేసింది. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో 13,218 గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా 20 వేలకు పైగా గ్రామీణ పేదలకు మినీ గోకులాలు నిర్మించారు. పశువుల దాహార్తి తీర్చేందుకు గ్రామాల్లో 20 వేల నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. అనకాపల్లి జిల్లాలో రూ. 1.85 లక్షల కోట్లతో ఔఖఅ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు, శ్రీసిటీలో రూ. 5 వేల కోట్లతో ఒఉ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ, రూ. 65 వేల కోట్లతో రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు, అనకాపల్లిలో రూ. 1.35 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రామాయపట్నంలో రూ. 96,862 కోట్లతో ఃఅఖఒ రిఫైనరీ, రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో ఓూఓఇ పార్కులు ఏర్పాటు దిశగా అడుగులుపడుతున్నాయి. ఇలా భారీగా పెట్టుబడులు వచ్చాయి. ఎన్డీఏలో టీడీపీ ముఖ్యమైన భాగస్వామిగా ఉండటంతో కేంద్రం రాష్టానికి సహాయం చేస్తోంది. చంద్రబాబు నాయుడు ఈ అవకాశాన్ని రాష్ట్ర అభివృద్ధి కోసం పూర్తిగా ఉపయోగించుకుంటున్నారు. రాజధాని అమరావతికి రూ. 15 వేల కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ. 12,500 కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 11,400 కోట్లు సాధించారు. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికవాడలకు కేంద్రం రూ. 5 వేల కోట్లు ఇచ్చింది. విశాఖకు రైల్వే జోన్ మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులు మొదలయ్యేలా చూసింది. రూ. 72 వేల కోట్ల హైవే ప్రాజెక్టులు, రూ. 70 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టు పనులకు కేంద్రం అనుమతి ఇచ్చింది. రూ. 2245 కోట్లతో అమరావతికి 57 కిలోమీటర్ల రైల్వే లైన్ మంజూరు చేసింది. మిగిలిన పథకాల విషయానికి వస్తే.. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తోంది. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశారు.. మత్స్యకారుల సేవ పథకం ద్వారా రూ. 20 వేల ఆర్థిక సాయం అందించారు. రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించారు.. 21 ప్రధాన దేవాలయాల్లో నిత్య అన్నదాన పథకాన్ని తీసుకొచ్చారు. ఈ నెలలోనే "అన్నదాత సుఖీభవ" పథకాన్ని కూడా అమలు చేయనున్నారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలులోకి తెచ్చారు. ఇవాళ "తల్లికి వందనం" నిధులు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలులోకి రానుంది. అంతేకాదు చిష్ట్రజీబిబంజూజూ గవర్నెన్స్ మన మిత్ర ద్వారా 350 రకాల సేవలు అందిస్తున్నారు. దేవాలయాల్లో నాయి బ్రాహ్మణుల వేతనాలను రూ. 25 వేలకు పెంపు.. చేనేతలకు ఊూ ఎత్తివేశారు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించారు.. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. వీటితో పాటుగా టీచర్లకు మేలు చేసేలా 117 జీవో రద్దు చేయడంతో పాటు యాప్ ల భారం తగ్గించారు. ఉద్యోగులకు ఏడాది కాలంలో రూ. 7500 కోట్లు విడుదల చేశారు. . అంగన్వాడీలు, ఆశాలకు రూ. 1.5 లక్షల మేర లాభం చేకూరేలా గ్రాట్యుటీ అమలు చేశారు. పోలీసులకు రూ. 213 కోట్ల సరెండర్ లీవుల సొమ్ము విడుదల చేశారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో 5 చోట్ల రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లు ఏర్పాటు చేస్తున్నారు. విశాఖలో ఎఆూతో ఒప్పందం చేసుకుని స్థలం కేటాయించారు. అమరావతిలో క్వాంటం వ్యాలీకి భూములు కేటాయించారు. ఇలా ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారు. ఎలాగైనా 2029 నాటికి అమరావతి, పోలవరం ప్రాజెక్టును ఓ కొలిక్కి తీసుకురావాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. కేంద్రం సహకారంతో వచ్చే నాలుగేళ్లు అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తామంటోంది కూటమి ప్రభుత్వం. ప్రధానంగా కూటమి ప్రభుత్వానికి నిధుల సమస్య వెంటాడుతుండగా.. కేంద్రం సహకారంతో ముందుకు సాగుతామంటున్నారు. ఓ వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరో వైపు అభివృద్ధిని కొనసాగించాలంటే అంత ఆషామాషీ కాదు.. వచ్చే నాలుగేళ్లు ఎన్నో సవాళ్లు ఎదురవ్వడం ఖాయమనే చెప్పాలి. మరి చంద్రబాబు తనకు ఉన్న అనుభవంతో ఎలా డీల్ చేస్తారో చూడాలి.

# ఫార్మా పరిశ్రమలో గ్యాస్ లీక్. ఇద్దరు మృతి ఒకరి పరిస్థితి విషమం

పరవాడ పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో ప్రమాదం సాయి శ్రేయాస్ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో గ్యాస్ లీకై ఇద్దరు మృతి చెందారు. ఒకరి పరిస్థితి విషమంగా వుంది. పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులు గ్యాస్ లీక్ ఘటనపై సమగ్ర విచారణ చేయాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు గతంలో కూడా ప్రమాదం జరిగిందని భద్రతా ప్రమాణాలు వైఫల్యం వలనే ఈ ప్రమాదం జరిగిందని గని శెట్టి అన్నారు. మృతులు పరిమి చంద్రశేఖర్ (సేఫ్టీ మేనేజర్ ) , సరగడం కుమార్. బైడు బైసల్ అనే వ్యక్తి చికిత్సల పొందుతున్నాడు.మృతదేహాలను కేజీహెచ్ మార్చురీకి తరలించారు.

# బాల్య వివాహాలు చేయకూడదు గ్రామ సర్పంచ్ మెగతాల్ అరుణ్ కుమార్

దేవనకొండ జూన్ 12

మండలం పరిధిలోని తెర్నేకల్ గ్రామం లో కిషోర వికాసం ప్రోగ్రాం నిర్వహించారు.ఆస్పరి ప్రాజెక్టు తెర్నేకల్ సెక్టార్ తెర్నేకల్ గ్రామం లో అంగన్వాడీ సెంటర్ నందు గ్రామ సర్పంచ్ శ్రీ మొగతాల్ అరుణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో లో కిషోర వికాసం గూర్చి అంటే బాల్య వివాహాలు చేయకుండా, 18 సంవత్సరాలు నిండిన తరువాత నే పెళ్లిళ్లు చేసుకోవాలి అని, ఒకే ఇంట్లో ఉన్న కొడుకు కూతురు పట్ల లింగ వివక్షత చూపకూడదు అని, బాలల హక్కులు బాలల చట్టాలు గురించి పిల్లల తల్లిదండ్రులు కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు,హెల్పర్స్ పాల్గున్నారు.

# స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి , కమిషనర్ మౌర్య

తిరుపతి, ఒకటవ డివిజన్ పరిధిలోని పద్మావతినగర్ లో నిర్మించిన ఎంపిపి స్కూల్ ను బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ నారపురెడ్డి మౌర్య ప్రారంభించారు. స్కూల్ ఆవరణను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్డీఏ కూటమి వచ్చిన వెంటనే స్కూల్ పనులు ప్రారంభించి ఏడాది లోపే ప్రారంభించుకోవడం విద్యకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. విద్యారంగాన్ని అభివృద్ధిపరిచి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం కింద ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యాసామాగ్రిని విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్నదని ఆయన తెలిపారు. పేదరికం చదవుకు అడ్డు రాకూడదని తల్లికి వందనం పథకాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆయన చెప్పారు. ఈ పథకం నిధులను నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతలకు గురువారం స్కూల్స్ ప్రారంభం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం జమ చేస్తుందని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకాన్ని అమలు చేస్తూ డ్రాప్ అవుట్స్ ను పూర్తిగా నియంత్రించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కాగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ తిమ్మినాయుడుపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్డు వేయడంతో స్కూల్ భవనం తొలగించారని అన్నారు. అందుకు ప్రత్యామ్నాయంగా చింతలచేను వద్ద స్కూల్ నిర్మించాలని అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మండల పరిషత్ స్కూల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసి ప్రారంభించామని అన్నారు. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు 60 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వీరందరి ఒక్కో క్లాస్ కు ప్రత్యేకంగా ఒక్కో గది ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ అన్నా అనిత, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.రమణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి సీజీఆర్ఎఫ్ లోకల్ కోర్టులు నిజామాబాద్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ

మెట్ పల్లి, అపరిష్కృతంగా మిగిలిపోయిన విద్యుత్ సంబంధిత సమస్యలు తక్షణమే పరిష్కరించడానికి లోకల్ కోర్టులు నిర్వహిస్తున్నామని, అందుకు విద్యుత్ అధికారులు,సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని సీజీఆర్ఎఫ్-2, నిజామాబాద్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మెట్ పల్లి లో విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సంబంధించి ఏర్పాటు చేసిన పరిష్కార వేదిక-లోకల్ కోర్టు ఫోరమ్ చైర్ పర్సన్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులు వినియోగారుల సమస్యను లోతుగా పరిశీలించి వెనువెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని, ఉపేక్షిస్తే, అలసత్వం ప్రదర్శించిన ఉద్యోగులపై కఠినమైన చర్యలుంటాయన్నారు.వినియోగదారుల పట్ల జవాబుదారీ తనంతో ఉండాలని, అన్ని విధ్యుత్ కార్యాలయాల ముందర పౌర సేవా పత్రం అతికించాలని, ఇంజనీర్లు, సిబ్బంది చరవాణి నంబర్లను గోడలపై రాయించాలని ఆదేశించారు.

# వైజాగ్ నుంచి నేరుగా అబుదాబి

విశాఖపట్టణం, జూన్ 12,

ఆంధ్రప్రదేశ్ నుండి విదేశాలకు కనెక్టివిటీని పెంచేందుకు విశాఖపట్నం-అబుదాబి మధ్య విమాన సర్వీసులు ఈ నెల 13 నుండి ప్రారంభం కానున్నాయి. ఇండిగో ఎయిర్లైన్స్ ఈ సేవలను వారానికి నాలుగు రోజులు నడపనుంది. జూన్ 15 నుండి విశాఖపట్నం-భువనేశ్వర్ మధ్య కూడా విమాన సర్వీసు ప్రారంభమవుతుంది. విజయవాడ-బెంగళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్ప్రెస్ సర్వీసులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. జులై 2 నుండి విజయవాడ నుండి కర్నూలుకు ఇండిగో విమాన సర్వీసును ప్రారంభించనుంది.ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు కనెక్టివిటీలో మరో ముందడుగు పడింది. విశాఖపట్నం-అబుదాబి మధ్య అంతర్జాతీయ విమాన సేవలు ప్రారంభంకానున్నాయి. ఈ నెల 13 (శుక్రవారం) నుంచి ప్రారంభించనున్నట్లు ఇండిగో ఎయిర్లైన్స్ ప్రతినిధులు తెలిపారు. విశాఖపట్నం-అబుదాబి మధ్య నడిచే ఈ విమానం సోమ, బుధ, శుక్ర, ఆదివారాల్లో (వారానికి నాలుగు రోజులు).. విశాఖ విమానాశ్రయం నుంచి ఉదయం 9.45 గంటలకు బయల్దేరి వెళుతుందని పేర్కొన్నారు. ఈ విమానం తిరుగు ప్రయాణంలో అబుదాబి నుంచి అదే రోజు మధ్యాహ్నం 2.35 గంటలకు బయల్దేరి విశాఖపట్నంకు చేరుకుంటుందని తెలిపారు.అలాగే విశాఖపట్నం-భువనేశ్వర్ మధ్య విమాన సర్వీసు జూన్ 15 నుంచి ప్రారంభంకానుంది. ఈ విమానం మధ్యాహ్నం 1.55కి విశాఖపట్నం చేరుకొని తిరిగి 2.25కి భువనేశ్వరకు వెళుతుంది అన్నారు. ఇటు జూన్ 2 నుంచి విజయవాడ-బెంగళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్ప్రెస్ సర్వీసులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. మరోవైపు ఇండిగో విమానయాన సంస్థ జులై 2 నుంచి విజయవాడ నుంచి కర్నూలుకు విమాన సర్వీసును ప్రారంభించనుంది. దక్షిణ భారత సేల్స్ డైరెక్టర్ సౌరభ్ సచ్‌దేవా ఈ విషయాన్ని తెలిపారు.విజయవాడ నుంచి దుబాయ్, సింగపూర్‌లకు కూడా విమాన సర్వీసులు నడపాలని ఏపీ ఛాంబర్స్ కోరింది. గతంలో సింగపూర్‌కు ఇండిగో విమానాలు నడిపినప్పుడు మంచి స్పందన వచ్చిందని ఛాంబర్స్ గుర్తు చేసింది. ఈ మేరకు సౌరభ్ సచ్‌దేవా బృందం ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కర్‌రావుతో సమావేశమైంది. గతంలో ఇండిగో సింగపూర్‌కు విమానాలు నడిపినప్పుడు 80 శాతం సీట్లు నిండాయని గుర్తు చేశారు. దుబాయ్, సింగపూర్‌లకు విమాన సర్వీసులు చాలా అవసరమన్నారు. త్వరలో ప్రారంభంకానున్న ఈ సర్వీసుల ద్వారా ఆంధ్రప్రదేశ్, ఒడిశా మధ్య సంబంధాలు బలోపేతమవుతాయన్నారు పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఈ కొత్త విమాన సర్వీసుల ద్వారా ఏపీ రాజధాని ప్రాంతాన్ని భారతదేశంలో ప్రధాన టెక్ హబ్‌లలో ఒకటైన బెంగళూరుకు అనుసంధానం కావొచ్చు అన్నారు. ఇటు విశాఖ-భువనేశ్వర్ సర్వీసుతో రెండు తూర్పు తీర నగరాల మధ్య వాణిజ్య, పర్యాటక, సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి దోహదపడుతుంది అన్నారు.

# దసరా నుంచి మెట్రో పనులు షురూ...

విశాఖపట్టణం, జూన్ 12

విశాఖ మెట్రో ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. ఈ ఏడాది అక్టోబర్‌లో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే కీలక ముందడుగు పడింది. ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ అధికారులు, మెట్రో రైలు అధికారులు విశాఖలో పర్యటించారు. మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్న ప్రాంతాలను పరిశీలించారు. మూడు కారిడార్లతో 42 స్టేషన్లతో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని డీపీఆర్ రూపొందించిన సంగతి తెలిసిందే.విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్ట కోసం నిర్దేశించిన ప్రాంతాలను ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులు, మెట్రో రైల్ అధికారులు సోమవారం పరిశీలించారు. అనంతరం.. ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు గురించి కీలక వివరాలు వెల్లడించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును 46.22 కి.మీ మేరకు నిర్మించనున్నట్లు తెలిపారు. విశాఖ మెట్రోలో మొత్తం 42 స్టేషన్లు ఉంటాయని వెల్లడించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు మొదటి దశ కోసం రూ.11000 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నట్లు ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి వెల్లడించారు. కొమ్మాది నుంచి కూర్మన్నపాలెం వరకూ.. మెట్రో స్టేషన్ల కోసం నిర్దేశించిన ప్రాంతాలను పరిశీలించినట్లు వెల్లడించారు.మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజక్టు నిర్మాణ పనులను అక్టోబర్ నుంచి ప్రారంభించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఏపీ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఇదే విషయాన్ని ఇటీవల వెల్లడించారు. విశాఖ మెట్రో పనులను అక్టోబరులో ప్రారంభిస్తామని.. డబుల్ డెక్కర్ విధానంలో నిర్మించేలా డీపీఆర్ రూపొందించినట్లు నారాయణ ఇటీవల వివరించారు. మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు కన్సల్టెన్సీ నియామకం కోసం.. అమరావతి మెట్రో రైలు కార్పొరేషన్ ఏప్రిల్ నెలాఖరులో బిడ్లను కూడా ఆహ్వానించిందిమరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టను మూడు కారిడార్లలో నిర్మించాలని డీపీఆర్ రూపొందించారు. మొదటి దశలో మూడు కారిడార్లలో ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించారు. మొత్తం 46.22 కి.మీ. మేరకు 42 స్టేషన్లతో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్ట నిర్మించాలని ప్రతిపాదించారు. విశాఖ స్టీల్ ప్లాంటు-కొమ్మాది కూడలి వరకు ఒక కారిడార్ నిర్మించనున్నారు. ఈ కారిడార్ 34.40 కి.మీ మేర ఉండనుంది. ఈ కారిడార్‌లో 29 మెట్రోస్టేషన్లు ప్రతిపాదించారు. అలాగే గురుద్వారా నుంచి పాత పోస్టాఫీసు వరకు రెండో కారిడార్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ కారిడార్‌లో 5.07 కి.మీ.లలో 6 స్టేషన్లు ఉండనున్నాయి. తాటిచెట్లపాలెం - చినవాల్తేరు 6.75 కిలోమీటర్ల మేరకు మూడో కారిడార్ నిర్మించనున్నారు. ఈ కారిడార్‌లో 7 మెట్రో స్టేషన్లు ఉండనున్నాయి.అలాగే విశాఖ మెట్రో ప్రాజెక్టులో ఐదు ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు కూడా ఉండనున్నాయి. రెండు, మూడు ప్రాంతాలను కలుపుతూ ఐదు చోట్ల ఈ ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఎన్ఏడీ కూడలి, తాటిచెట్లపాలెం, గురుద్వారా కూడలి, మద్దిలపాలెం, హనుమంతువాక కూడలి వద్ద ఈ సమీకృత మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఇక విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు కోసం కేంద్రం అందించే సహకారంతో పాటుగా.. బ్యాంకుల నుంచి రుణం సేకరించనున్నారు. ఆందులో భాగంగానే ఏడీబీ ప్రతినిధులు సోమవారం విశాఖలో పర్యటించారు.

# గజం రూ.2.98 లక్షలు, అమ్మో అన్ని కోట్లా..

హైదరాబాద్, జూన్ 12,

హైదరాబాద్ ఐఖఊః హౌసింగ్‌బోర్డు స్థలాలను బుధవారం అధికారులు వేలం వేశారు. ఈ వేలంలో రికార్డు స్థాయిలో రూ.141.36 కోట్ల ఆదాయం సమకూరింది. పశ్చిమ డివిజన్ హౌసింగ్‌బోర్డు అధికారులు నిర్వహించిన ఈ వేలంలో 198 గజాల నుంచి 987 గజాల విస్తీర్ణం కలిగిన 18 ఇళ్ల స్థలాలను 87 మంది పోటీదారులు దక్కించుకున్నారు. మొత్తం 6,236.33 గజాల స్థలాలు విక్రయించబడ్డాయి. హౌసింగ్‌బోర్డు కమిషనర్ గౌతమ్ తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ-హైటెక్ సిటీ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలాలకు భారీ డిమాండ్ ఏర్పడింది.ముందుగా ఏడో ఫేజ్‌లోని నాలుగు వరుస స్థలాలకు కనీస ధర రూ.1.25 లక్షలు ఉండగా.. గజానికి రూ.2 లక్షలకు పైగా ధర పలికింది. మలుపులోని ఎంఐజీ ప్లాట్‌కు అత్యధికంగా గజానికి రూ.2.52 లక్షలు లభించింది. తర్వాత కనీస ధర రూ.1.50 లక్షలతో వేలం నిర్వహించిన స్థలాలకు అత్యధికంగా గజానికి రూ.2.98 లక్షలు, అత్యల్పంగా రూ.1.70 లక్షలు పలికాయి. కైతలాపూర్‌లో 36.16 గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలాన్ని సైతం గజం రూ.1.14 లక్షలకు విక్రయించారు. ఈ స్థాయిలో డిమాండ్ రావటం ఇటీవల కాలంలో ఇదే మొదటిసారి అని అధికారులు వెల్లడించారు. ఇది హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగానికి డిమాండ్ పెరుగుతున్నట్లు సూచిస్తుందని చెప్పారు.కాగా, ప్రభుత్వం నిర్వహించే వేలంలో స్థలాలు కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. అందకు పలు కారణాలు ఉన్నాయని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వ భూములకు సాధారణంగా ఎలాంటి వివాదాలు ఉండవు. యాజమాన్య పత్రాలు స్పష్టంగా, పారదర్శకంగా ఉంటాయి. ప్రైవేట్ భూముల్లో తరచుగా కనిపించే కోర్టు కేసులు, ఎన్‌కంబరెన్స్‌లు వంటి సమస్యలు ప్రభుత్వ భూముల్లో తక్కువగా ఉంటాయి. ఇది కొనుగోలుదారులకు భద్రతా భావాన్ని కలిగిస్తుంది. ప్రభుత్వాలు సాధారణంగా ప్లాట్లను వేలం వేసే ముందు వాటి చుట్టూ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తాయి. రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండే అవకాశం ఎక్కువ. కేపీహెచ్‌బీ-హైటెక్ సిటీ ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న స్థలాలకు రికార్డు ధరలు పలకడానికి ఇదొక ప్రధాన కారణమని చెబుతున్నారు.

# అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.. బుధవారం జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామంలో రూపాయలు 6 లక్షల నిధులతో నిర్మించిన గౌడ యువజన సంక్షేమ సంఘం నూతన భవనాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు....ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఅన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.గౌడన్న లకు రక్షణగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ చేపట్టారని,గౌడన్న గాయపడితే వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం కిట్ల ను పంపిణీ చేస్తుందని అన్నారు.రక్షణగా ప్రతి గీత కార్మికుడు కిట్లను తప్పనిసరిగా వాడుకోవాలన్నారు.చల్గల్ వ్యవసాయ మార్కెట్ లో 2 కోట్ల తో సీసీ రోడ్,ధాన్యం ఆరబోతకు ఫ్లోర్ పనులు పూర్తయ్యాయిని,18 కోట్ల తో జగిత్యాల తిప్పన్న పెట్ బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు అయిందని,జగిత్యాల జిల్లా లో జగిత్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు.ప్రతి గ్రామానికి 20 నుండి 50 లక్షల వరకు ఈజీఎస్,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయటం జరిగింది.హస్నాబాద్ గ్రామాన్ని పైలట్ గ్రామం గా ఎంపిక చేసి 45 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేయటం జరిగింది.కొందరికి డబ్బులు కూడా అకౌంట్ లో జమ అయ్యాయి అన్నారు.తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి,సంక్షేమంలో దూసుకుపోతుంది అని అన్నారు.ముఖ్యమంత్రి తో కలసి పనిచేసి మరిన్ని నిధులు తెచ్చి కుల సంఘాల అభివృద్ధికి,జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి,డిఈ మిలింద్,ఏఈ విజయ్, కార్యదర్శి ప్రమోద్, మాజీ ఎంపిటిసి దమ్మ మల్లారెడ్డి, గౌడ్ సంఘం అధ్యక్షులు వెంకటరాజం, నాయకులు సుగుణాకర్ రావు, భీమారావు,దూడ వెంకటేష్,వావిలాల నవీన్, ధర్మరాజు,సుదర్శన్,పూర్ణచందర్ రావు,రాజశేఖర్,విగ్నేష్,గౌడ సంఘ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు

## పొదిలిలో పొగాకు బోర్డును సందర్శించిన మాజీ ముఖ్యమంత్రి జగన్

ఒంగోలు జూన్ 12,

రాష్ట్రంలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నా పట్టించుకునే స్థితిలో కూటమి ప్రభుత్వం లేదని, చంద్రబాబు సీఎం కావడం రైతుల పాలిట శాపమని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పొదిలి పొగాకు బోర్డును సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇవాళ రైతులు నానా అవస్థలు పడుతున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రకాశం జిల్లాలో (పరుచూరు, కొండెపి) ఇటీవలే ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. మద్దతు ధర కంటే తక్కువవకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వుందని అన్నారు. రాష్ట్రంలోని రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నామని, ఏ రైతు చూసినా తక్కువ ధరలకు తమ పంటలను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని జగన్ అన్నారు. వరి, మిర్చి, పొగాకు పంటలు చూసినా గిట్టుబాటు ధర లేదన్నారు.మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ, కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా హయాంలో ఖరీఫ్ సీజన్లోనే పెట్టుబడి సాయం అందించాం. చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా మరో రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు. గతేడాది రైతు భరోసా రూ.20 ఎగ్గొట్టారు. మోదీ ఇచ్చారు. చంద్రబాబు ఎగ్గొట్టారని అన్నారు.

# పొదిలిలో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు మహిళల నుంచి నిరసన సెగ

ఒంగోలు జూన్ 12,

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం నాడు ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనకు వెళ్లారు. పొగాకు వేలం కేంద్రం వద్ద రైతులను పరామర్శించి వారితో మాట్లాడేందుకు అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జగన్‌కు నిరసన సెగ తగిలింది. సాక్షి టీవీలో అమరావతి మహిళలను కించపరుస్తూ డిబేట్ నిర్వహించడంపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొదిలిలో అడుగడుగునా నల్ల బెలూన్లు, ఫ్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. మహిళలకు జగన్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు

# ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వరరావు ను అభినందించిన కృష్ణా జిల్లా ఎస్పీ

మచిలీపట్నం జూన్ 12,

ఎస్పీ కార్యాలయంలో బుధవారం కృష్ణా జిల్లా క్రైమ్ మీటింగ్ సందర్భంగా, జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులకు నగదు రివార్డులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడి చలానాలు విధించబడి ఎప్పటి నుండో మరుగునపడి ఉన్న 1927 చలానాలను వసూలు చేయడం ద్వారా సుమారు రూ. 32 లక్షల నగదు ప్రభుత్వ ఖజానాకు జమ చేశారు. విధి నిర్వహణలో ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వరరావు ప్రతిభకు గుర్తింపుగా నగదు రీవార్డు ను ఎస్పీ ఆర్ గంగాధర్ రావు చేతుల మీదగా అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బందరు ట్రాఫిక్ పోలీసులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఏడాదిలో ఐదు వందల రోబోటిక్ సర్జరీలు

హైదరాబాద్ జూన్ 12,

మెడికవర్ హాస్పిటల్ లో ఒక సంవత్సర కాలంలో ఐదు వందల రోబోటిక్ సర్జరీ లు విజయవంతంగా పూర్తి చేసినట్లు మెడికవర్ డాక్టర్ల బృందం తెలిపింది.. హైదరాబాద్ మాదాపూర్ లోని మెడికవర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో డాక్టర్స్ మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్ లో అన్ని విభాగల డాక్టర్ లు తక్కువ సమయం లో ఐదు వందల రోబోటిక్ సర్జరీ లు చేయడం అరుదైన ఘనత అన్నారు.. మెడికవర్ మేనేజ్ మెంట్ సహకారంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు.. కష్టమైన, క్లిష్టమైన సర్జరీ లు అన్ని రోబోటిక్ తో సులభంగా చేస్తునమని, దీని వలన పెషేంట్ లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందాన్నారు.. తక్కువ ఖర్చు అవడం, పెషేంట్ లకు పెయిన్ తక్కువగా ఉండడం, సమయం సేవ్ అవుతుండడం వలన పెషేంట్ లు అందరు రోబోటిక్ సర్జరీ ల పట్ల ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు.. రోబోటిక్ సర్జరీ ల వలన పెషేంట్ లు త్వరగా కోలుకొని, త్వరగా ఇంటికి వెళ్లి అన్ని పనులు చేసుకోవచ్చని తెలిపారు.. రోబోటిక్ సర్జరీ ల వలన డాక్టర్ల కీ కూడా సమయం ఆదా అవుతుందని, ఇంతకుముందు గంటల తరబడి చేసే సర్జరీ లకు ఇప్పుడు తక్కువ సమయం లోనే సర్జరీ లు పూర్తి చేస్తున్నామన్నారు.. రోబోటిక్ వలన కుట్లు తొందరగా మాని పెషేంట్ త్వరగా రికవరీ అవుతాడు..

# తిరుపతి సహాయసంచాలకులుగా వేలాయుధం

తిరుపతి,తిరుపతి సహాయసంచాలకులుగా వేలాయుధం ఈరోజు పదవి బాధ్యతలు స్వీకరించారు. బుధవారం తిరుపతిలోని స్థానిక కలెక్టరేట్లో ఉన్న సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో సహాయ సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో తిరుపతి, రాజంపేట, అనంతపురం ప్రాంతాలలో సమాచార పౌర సంబంధాల కార్యాలయాలలో డివిజనల్ పిఆర్ఓగా విధులు నిర్వహించారు.

# 12 కొత్త వారికే శాఖలు కేటాయింపు

హైదరాబాద్, జూన్ 12,

ముగ్గురు తెలంగాణ కొత్త మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి శాఖలు కేటాయించారు. గడ్డం వివేక్ వెంకటస్వామికి కార్మిక, న్యాయ, క్రీడల శాఖను కేటాయించారు. వాకిటి శ్రీహరికి పశు సంవర్ధక, కమర్షియల్ టాక్స్ శాఖలు కేటాయించారు. అడ్లూరి లక్షణ్ కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను ఇచ్చారు. పాత మంత్రుల శాఖల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. ఏ క్షణంలో అయినా అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. మంత్రుల ప్రమాణ స్వీకారం తర్వాత ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. హైకమాండ్ తో సుదీర్ఘ చర్చల తర్వాత ఢిల్లీ నుంచి తిరిగి వచ్చారు. వెంటనే చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుతో సమావేశమయ్యారు. తన వద్ద ఉన్న పదకొండు శాఖల్లో కొన్నింటిని కొత్త మంత్రులకు కేటాయించే ప్రక్రియను పూర్తి చేశారు. సీఎం రేవంత్ వద్ద హోం, మున్సిపల్, విద్య వంటి కీలకమైన శాఖలు ఉన్నాయి. అయితే రేవంత్ రెడ్డి వాటిని కొత్త మంత్రులకు కూడా కేటాయించలేదు. సీనియర్లలో కొంత మంది ఆ శాఖలు తమకు కేటాయించేలా ఆదేశించాలని హైకమండ్ వద్ద లాబీయింగ్ చేసుకున్నట్లుగా ప్రచారం జరిగింది. రేవంత్ ఢిల్లీలో ఉన్న సమయంలోనే ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఢిల్లీ వెళ్లారు. భట్టి విక్రమార్కతోనూ హైకమాండ్ సంప్రదింపులు జరిపిందని అనుకున్నారు. వారు ప్రధానంగా తమకు హోంశాఖ ను కేటాయించేలా ఒత్తిడి చేశారని అంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి మాత్రం హోంశాఖను తన వద్దనే అట్టి పెట్టుకున్నారు. అంతే కాదు.. మున్సిపల్ శాఖ, విద్యా శాఖను కూడా ఇతర మంత్రులకు కేటాయించలేదు. ఇప్పటికీ కేబినెట్ లో మూడు ఖాళీగా ఉన్నాయి. ఒక వేళ ఆ మూడు స్థానాలను భర్తీ చేస్తే.. పదవులు పొందేవారికి అత్యంత కీలక శాఖలు లభిస్తాయని అనుకోవచ్చు. హైకమాండ్ తో చర్చలు , ఇతర సమీకరణాలను చూసుకుని రేవంత్ రెడ్డి మంత్రులకు శాఖలు కేటాయించినట్లుగా తెలుస్తోంది. మరో వైపు ఎడ్యుకేషన్, హోం, మున్సిపల్ వంటి కీలకమైన శాఖలకు ప్రత్యేకంగా మంత్రి లేకపోవడం వల్ల పాలనపై ప్రభావం పడుతోందని వస్తున్న విమర్శలను రేవంత్ పట్టించుకోలేదు. ఆ శాఖలను కూడా తానే చూసుకోవాలని డిసైడయ్యారు. సీనియర్ల ప్రయత్నాలను రేవంత్ విజయవంతంగా నిలిపివేశారని.. ప్రభుత్వంలో మరో పవర్ సెంటర్ అయ్యేందుకు ఎవరికీ అవకాశం ఇవ్వకూడదని భావిస్తున్నారని అంటున్నారు. నేడో రేపో.. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులతో పాటు క్యాడర్ ఆశిస్తున్న కీలకమైన కార్పొరేషన్ల పదవుల పేర్లను కూడా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. వీటిపైనా ఢిల్లీలో రేవంత్ కసరత్తు చేసి హైకమాండ్ కు జాబితా ఇచ్చినట్లుగా తెలుస్తోంది.

# సెల్లార్లతోకి వర్షం నీరు

చందానగర్ జూన్ 12

బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా చందానగర్ జాతీయ రహదారిపై ఉన్న షాపింగ్ కాంప్లెక్సోని సెల్లార్లలోకి వరద నీరు చేరింది.దాంతో భారీగా ఆస్తి నష్టం జరిగింది.లింగంపల్లి రైల్వే అండర్ పాస్ లోకి నీరు చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జి ఎస్ ఎం మాల్ వద్ద వరద నీటికి కారు కూడా కొట్టుకు వచ్చిన పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా స్థానిక అపార్ట్మెంట్ సెల్లార్ లో కూడా నీరు చేరడంతో ప్రజలు మోటార్లు ఉపయోగించి నీటిని బయటకు తీస్తున్నారు...

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య....,మెరుగైన సౌకర్యాలు

## జిల్లా విద్యాధికారి కె. రాము

ధర్మపురి,జూన్ 12

ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులతో జిల్లా విద్యాధికారి కె రాము గారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయుడు నూనావత్ రాజేష్ తన ముగ్గురు పిల్లలు అనిరుధ్, అన్విత,అక్షర లను కమలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సంపూర్ణ మూర్తిమత్వం అభివృద్ధి జరుగుతుందని మరియు అర్హత కలిగిన, అనుభవజు&జలైన ఉపాధ్యాయులు ఉంటారని ఉచితంగాపాఠ్యపుస్తకాలతోపాటు రెండు జతల యూనిఫామ్స్,నోట్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.మండల విద్యాధికారి సీతా లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మ్యాన పవన్ కుమార్,ఆసిఫ్,రాజేష్,ప్రీతి, సంపూర్ణ, వేంకటవ్వ గ్రామ పెద్దలు వెల్మల నతీష్,కుమ్మరి తిరుపతి,కుమ్మరి.రవి, ఒడ్డేటి భూమయ్య,,ఒడ్డేటి నరేష్,సత్తంశెట్టి అనిల్,కుమ్మరి రాజన్న,ఆకుల ప్రసాద్, సిఆర్పీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# గాంధీ భవన్ ప్రజా దర్బార్ కార్యక్రమంలో 109 కి పైగా ప్రజల నుంచి వినతులు

హైదరాబాద్ జూన్ 12

బుదవారం గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు ప్రవేశపెట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా మంత్రి కొండా సురేఖ పాల్గొన్నరు.ఈ సందర్బంగా 109 కి పైగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

# విజయ్ మాల్యా లెక్క సంగతేంటీ

హైదరాబాద్, జూన్ 12,

భారతదేశంలో కేసులు ఎదుర్కొంటున్న సమయంలో దేశం విడిచి పారిపోయిన వ్యక్తులలో విజయ్ మాల్యా ఒకరు. ఆయన ఒక తెలివైన వ్యాపారవేత్త, క్రీడాభిమాని. రాజకీయ అనుభవజ్ఞుడు. కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూసివేత తర్వాత మాల్యా దురదృష్టం ప్రారంభమైంది. ఆర్థిక అవకతవకలు, రుణాలు తిరిగి చెల్లించకపోవడం వంటి కొన్ని తీవ్రమైన ఆరోపణలను ఆయన ఎదుర్కొన్నారు. 2016లో దేశం విడిచి వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు.విజయ్ మాల్యా చెప్పిన దాని ప్రకారం, బ్యాంకుల నుండి అతను పొందిన రుణాలు రూ.4,000 కోట్ల కంటే కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. వడ్డీ అంతా కలిపితే రూ.6,203 కోట్లు అవుతుంది. అయితే ప్రభుత్వం అతని ఆస్తులను స్వాధీనం చేసుకుని రూ.14,131.60 కోట్లు రికవరీ చేసినట్లు తెలుస్తోంది. అయితే తాను తీసుకున్న దానికంటే ఎక్కువ రికవరీ చేసినట్లు మాల్యా ఆరోపణ.భారతదేశంలో విజయ్ మాల్యాకు చెందిన అనేక ఆస్తులను ఈడీ, సీబీఐ, బ్యాంకులు జప్తు చేశాయి. అయితే, విజయ్ మాల్యాకు ఇప్పటికీ అపారమైన ఆస్తులు ఉన్నాయి. విజయ్ మాల్యాకు భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా వ్యాపారాలు ఉన్నాయి.ఫోర్బ్స్ ది ఇండిపెండెంట్ ప్రకారం.. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఎఖఒ జట్టు మాజీ యజమాని విజయ్ మాల్యా నికర విలువ 2013లో వి750 మిలియన్ల నుండి జూలై 2022 నాటికి వి1.2 బిలియన్లకు పెరిగింది. అయితే, అతని ఎయిర్‌లైన్ సామ్రాజ్యం ఆర్థిక పతనం, చట్టపరమైన సవాళ్లు మాల్యాను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టాయి.28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ చైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్ ఒప్పందాలతో అతను ఒక ప్రధాన వ్యాపారవేత్తగా ఎదిగాడు. అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజాలో విజయ్ మాల్యాకు ఒక పెంట్ హౌస్ ఉందని, దీనిని 2010లో వి2.4 మిలియన్లకు కొనుగోలు చేశారని తెలుస్తోంది. దీనితో పాటు, అతను ఒకే భవనంలో మూడు లగ్జరీ కాండోలను కలిగి ఉన్నాడని మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. ఈ లగ్జరీ కాండోలలో రెండు తన కుమార్తెతో కలిసి కొనుగోలు చేశాడు. దీనికి తోడు, అతను ఫ్రాన్స్‌లోని లే గ్రాండే జార్డిన్ ఎస్టేట్‌ను కలిగి ఉన్నాడు, ఇది కేన్స్ సమీపంలోని సెయింట్-మార్గరైట్ ద్వీపంలో ఉంది.

విజయ్ మాల్యా ప్రస్తుతం కలిగి ఉన్న కొన్ని ఆస్తులు:

లండన్‌లోని 19వ శతాబ్దపు, చాలా ప్రతిష్టాత్మకమైన భవనం అయిన కార్న్‌వాల్ టెర్రస్‌లోని 18, 19 ఫ్లాట్లలో ఆస్తులు.

బ్రిటన్‌లోని హెర్ట్‌ఫోర్డ్‌షైర్‌లో లేడీవాక్ మాన్షన్.

ముంబైలోని నేపియన్ సీ రోడ్‌లోని ఒక బంగ్లా

బెంగళూరులోని కింగ్‌ఫిషర్ టవర్‌లోని ఒక పెంట్ హౌస్

అమెరికాలోని కాలిఫోర్నియాలో ఒక భవనం

అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజా పెంట్‌హౌస్

ఫ్రాన్స్‌లోని సెయింట్-మార్గరీట్ ద్వీపంలో లే గ్రాండ్ జార్డిన్ ఎస్టేట్

# అందుబాటులోకి డబుల్ బెడ్ రూమ్స్ ఇళ్లు

హైదరాబాద్, జూన్ 12

హైదరాబాద్ వేగంగా విస్తరించే నగరాల్లో దేశంలో ఒకటి. ఎవరు పాలకులున్నప్పటికీ హైదరాబాద్ ఎదుగుదలను ఎవరూ ఆపలేరు. 1990వ దశకం నుంచి వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరం విస్తీర్ణం కూడా విపరీతంగా పెరిగింది. జనాభా కూడా అదే సమయంలో అంచనాలకు మించి దాటేసింది. హైదరాబాద్ లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలికవసతులు కల్పించాలంటే అధికార పార్టీలకు పెద్ద టాస్క్ అని చెప్పాలి. అన్నింటికీ అనుకూలమైన నగరంతో పాటు కాస్ట్ ఆఫ్ లివింగ్ కూడా తక్కువగా ఉండటంతో పాటు అన్ని రాష్ట్రాల ప్రజలకు చిరునామాగా మారడంతో హైదరాబాద్ కు రోజురోజుకూ జనం తాకిడి పెరుగుతుంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పెద్ద పెద్ద అపార్ట్ మెంట్లు కూడా వెలుస్తున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం ప్రధాన ఆదాయంగా వేలాది మందికి మారింది. ఇక్కడ గజం ధర ఇరవై లక్షలకు పైమాటే వీటిపైనే ఎక్కువ ఫోకస్... అయితే గత కొద్ది రోజుల నుంచి హైదరాబాద్ నగరంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు కొనుగోలు చేసే వారి సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే డబుల్ బెడ్ రూంఇళ్లకు డిమాండ్ పెరిగింది. అయితే డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం చేపట్టిన బిల్డర్లు ఆలోచించుకోవాల్సిన పరిస్థితి లేదు. డబుల్ బెడ్ రూం ఇళ్లు చదరపు అడుగులను అనుసరించి ధరలు పలుకుతున్నాయి. ఏరియాను బట్టి ముప్పయి నుంచి ప్రారంభమై అరవై లక్షల రూపాయల్లో డబుల్ బెడ్ రూం ఇళ్లు లభిస్తున్నాయి. అంటే ఒకరకంగా చూసుకుంటే చౌక ధరలకే డబుల్ బెడ్ రూం ఇళ్లు లభిస్తున్నాయి. 2023 సంవత్సరం వరకూ డబుల్ బెడ్ రూం ఇళ్లకంటే ట్రిబుల్ బెడ్ రూం ఇళ్లకు గిరాకీ ఉండేది. కానీ ప్రస్తుతం డబుల్ బెడ్ రూం ఇళ్లకు డిమాండ్ పెరిగిందని రియల్టర్లు చెబుతున్నారు. . ప్రాజెక్టులు పూర్తయినా డబుల్ బెడ్ రూం ఇళ్లు మిగిలి పోవడం లేదని బిల్డర్లు చెబుతున్నారు. ట్రిపుల్ బెడ్ రూం ఇళ్లు కొనుగోలు చేయాలంటే కనీసం ఎనభై లక్షల రూపాయల నుంచి కోటి రూపాయలకుపైగానే వెచ్చించి రావాల్సి ఉండటంతో నివాసం కోసం డబుల్ బెడ్ రూం ఇళ్లకు ప్రాధాన్యత పెరిగింది. ఎక్కువ మంది ట్రిబుల్ బెడ్ రూం ఇళ్లకు వెళుతున్నారని బిల్డర్లు కూడా అటు వైపు మొగ్గు చూపడంతో ప్రస్తుతం డబుల్ బెడ్ రూం ఇళ్లు సరసమైన ధరలకు లభిస్తున్నాయి. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం ఎక్కువగా జరుగుతుండటంతో వాటి ధరలను కూడా తగ్గించేందుకు బిల్డర్లు సిద్ధపడుతున్నారు. కనీసం తాము పెట్టిన పెట్టుబడి పైన ఐదు నుంచి పది శాతం లాభం ఉండేలా చూసుకుని విక్రయిస్తున్నారు వాటికే డిమాండ్ అట చదరపు అడుగు లెక్కన... డబుల్ బెడ్ రూం ఇళ్లు 800 చదరపు అడుగుల నుంచి పదిహేను వందల చదరపు అడుగుల వరకూ ఉంటున్నాయి. చదరపు అడుగుకు ఇంత మొత్తం చొప్పున ప్రాంతాన్ని బట్టి బిల్డర్లు వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా కొంపల్లి, మేడ్చల్ ప్రాంతంలో ఎక్కువగా ఈ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. కొంపల్లి ప్రాంతానికి మెట్రో రైలు కూడా వస్తుందని ఇటీవల ప్రభుత్వం ప్రకటించడంతో ఈ ప్రాంతంలో కొనుగోలు చేయడానికి ఎక్కువ మంది సిద్ధపడుతున్నారు. మరో వైపు హయత్ నగర్ వైపు కూడా ఇలాంటి ఇళ్ల సంఖ్య ఎక్కువగా ఉంది. బోడుప్పల్ ప్రాంతంలో కూడా డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ మార్కెట్ స్తబ్దుగా ఉండటంతో డబుల్ బెడ్ రూం ఇళ్లను కొనుగోళ్లపై భారీ ఆఫర్లు ప్రకటిస్తున్నారు. దీంతో వీటికి ఇప్పుడు హైదరాబాద్ నగరంలో గిరాకీ పెరిగింది.

# పోషణ తో కూడిన విద్యను అందించడమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, జూన్ 12

“మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో అమ్మ మాట ? అంగన్ వాడి బాట కార్యక్రమాన ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పోషణతో కూడిన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యమని,ఈ అంగన్వాడి కేంద్రంలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల యొక్క నమోదులు పెంచడం మరియు పిల్లల యొక్క ప్రీస్కూల్ హాజరును పెంచడమే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.

అంగన్వాడీ కేంద్రంలో ప్రైవైట్ బడులకు ధీటుగా పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కోసం ప్రత్యేకమైన సిలబసును రూపొందించి ఆటపాటలతో కూడుకున్న విద్యను పిల్లలకు అందజేసి పిల్లల్లో సృజనాత్మకను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు.. అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యూనిఫాములు, ఆట వస్తువులు,ఫర్నిచర్లు,మ్యాట్లు , ప్రియదర్శిని పుస్తకాలు పిల్లల కోసం అందజేయడం జరుగుతుందని చెప్పారు.అలాగే అంగన్ వాడి కేంద్రాలకు సొంత భవనాలతో పాటు మౌలిక సదుపాయాలు – త్రాగు నీరు,మరుగుదొడ్లు,విద్యుత్ కూడా అందిచాడనికి ప్రభుత్వం ప్రత్యక శ్రద్ధ చూపడం జరుగుతుందని పేర్కొన్నారు..ఈ విధంగా పిల్లలకు అమ్మ ఒడి తరువాత ,అంగన్ వాడి బడి తర్వాతి ఒడి గా ఉంటుందని అన్నారు. ఇలాంటి మెరుగైన సేవలను అంగన్వాడీ కేంద్రం ద్వారా అందజేయడం జరుగుతుందని అందుకని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమకు దగ్గరగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించి అంగడి వాడి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అందరిని కోరారు. చివరగా అంగన్ వాడి కేంద్రములో ఏర్పరిచిన బడి గంటను జిల్లా కలెక్టర్ ప్రారంభించి గంట కొట్టారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సుధన్, జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్, సిడిపిఓ వాణిశ్రీ, సూపర్వైజర్లు పవిత్ర, లత, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు, తల్లిదండ్రులు పిల్లలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్

జగిత్యాల :ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలనిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ సూచించారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం 100 రోజుల కార్యాచరణలో భాగంగా జగిత్యాల అర్బన్ మండలం నూకపల్లి గ్రామంలో జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్,జిల్లా ఉప వైద్యదికారి డాక్టర్ యన్. శ్రీనివాస్, వైద్యాధికారి డాక్టర్ సౌజన్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కల్లెడ ఆధ్వర్యంలో సమీకృత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ టి బీ అనుమానితులను ఇక్కడే పరీక్షించి ఎక్సరెలు కూడా నిర్వహించి పలితాలు వెంటనే తెలుపుతున్నామని చెప్పారు..

# పట్టు చూపించేకొనే ప్రయత్నంలో నక్సల్స్

వరంగల్, జూన్ 12,

ఆపరేషన్ కగార్' ప్రారంభమైనప్పటి నుంచి మావోయిస్టు పార్టీ మునుపెన్నడూ చూడలేనంత నష్టాన్ని చవి చూసింది. గత మూడు నెలల్లో పార్టీకి మూల స్తంభాలైన నాయకులను కోల్పోయింది. మావోయిస్టు క్యాడర్ చెల్లాచెదురైంది. చాలా మంది లొంగిపోయారు. మరికొందరు పోలీసులకు కోవర్టులుగా మారారు. పార్టీ ఉనికి ప్రశ్నార్థకమవుతున్న తరుణంలో భద్రతా బలగాలపై కౌంటర్ ఎటాక్ చేస్తుందన్న వార్త నిజంగానే పలు అనుమానాలకు తావిస్తుంది. అయితే ఇది నిజమే. జనవరి నుం? జూన్ నెల వరకు ప్రతీ ఏటా మావోయిస్టు పార్టీ చేసే వ్యూహాత్మక దాడుల్లో భాగమే ఈ కౌంటర్ ఎటాక్ రోజులుగా ఛత్తీస్‌గఢ్ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా బలగాలు తూటాల వర్షం కురిపిస్తున్నాయి. ఈ ఎన్‌కౌంటర్లలో ఏకంగా ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మృతి చెందారు. ఆయనతోపాటు మరో 27 మంది మావోయిస్టులు చనిపోయారు. అంతకు మునుపు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. మరో కేంద్ర కమిటీ సభ్యుడు, వైఎస్ హయాంలో శాంతి చర్చల్లో పాల్గొన్న నాయకుడు సుధాకర్ సైతం ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు భాస్కర్ అలియాస్ మైలారపు అడెల్లు ఎన్‌కౌంటర్‌లోనే చనిపోయారు. పెద్ద ఎత్తున ఛత్తీస్‌గఢ్‌లోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో మావోయిస్టులు పట్టు కోల్పోతున్నట్లు, భద్రతా బలగాలు పైచేయి సాధిస్తున్నట్లు అర్థమవుతుంది. అయితే, గత కొద్ది రోజులుగా జరుగుతున్న పోలీసు బలగాల దాడులకు ప్రతీకారంగా మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలోని కొంటా సమీపంలోని డోండ్రాలో పోలీసుల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఐఈడీలను పేల్చారు. ఈ ఘటనలో కొంటా డివిజన్ అదనపు ఎస్పీ ఆకాశ్ రావు తీవ్రంగా గాయపడి మృతి చెందారు. ఆయనతోపాటు డీఎస్పీ, సీఐలు సైతం గాయపడ్డారు. అయితే, మావోయిస్టుల ముఖ్యనేతల ఎన్‌కౌంటర్లకు ప్రతీకార దాడినా లేదా వ్యూహాత్మక దాడులా అన్న చర్చ ఇప్పుడు సాగుతోంది.కొద్ది రోజులుగా చాలా కీలక నేతలను మావోయిస్టు పార్టీ కోల్పోయింది. చాలా మంది పార్టీ సభ్యులు చనిపోయారు. కొందరు లొంగిపోయారు. ఈ తరుణంలో పార్టీ ఉనికి కాపాడుకోవడం కష్టమన్న వ్యాఖ్యలు వినిపించాయి. అయితే ఇలాంటి తరుణంలో దాడులు చేయడం మావోయిస్టు పార్టీ సిద్ధాంతంలో భాగమని చాలా తక్కువ మందికి తెలుసు. పార్టీ మనుగడకు ఇలాంటి సందర్భాల్లో ఎదురు దాడులు చేయడం అనేది ఆ పార్టీ వ్యూహంలోనూ, సిద్ధాంతంలోనూ ఉన్నాయి.మావోయిస్టు పార్టీ ఏకంగా తమ పార్టీ సుప్రీం లీడర్ నంబాల కేశవరావును కోల్పోయింది. ఇది ఆ పార్టీ క్యాడర్‌లోనూ, సానుభూతిపరుల్లోనూ తీవ్ర నిరాశ కలిగించే అంశం. భద్రతా బలగాలతో జరిపే పోరాటంలో కీలక ఆదేశాలు ఇచ్చే సుప్రీం కమాండర్‌ను ఆ పార్టీ కోల్పోతే, ఇంక ఎంత దారుణమైన పరిస్థితుల్లో ఆ క్యాడర్ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇలాంటి పరిస్థితులను ఊహించిన మావోయిస్టు పార్టీ ఇలాంటి సందర్భాల్లో దాడులు చేయడం ద్వారా పార్టీని బతికించుకోవచ్చన్న సిద్ధాంతాన్ని తయారు చేసుకుంది. ఇలాంటి సమయాల్లో చేసే దాడులు పార్టీ క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపుతాయి. వారి నైతిక స్థైర్యాన్ని పెంచి పోరాటం దిశగా నడిపిస్తాయని మావోయిస్టు పార్టీ నేతలు చెబుతారు. ఉద్యమాన్ని తిరిగి కొనసాగించడానికి, పార్టీ బలంగానే ఉందని సందేశం ఇవ్వడానికి ఈ దాడులు ఉపయోగపడతాయని చెబుతారు.పోలీసు బలగాలు చేసే దాడుల వల్ల తామేమీ బలహీనపడలేదన్న సందేశం ఇవ్వడానికి కూడా మావోయిస్టు పార్టీ ఇలాంటి ప్రతి దాడులను చేస్తుంది. భద్రతా దళాలు మావోయిస్టులను బలహీనపరిచాయని, ఇక ఆ పార్టీ బతికి బట్టకట్టడం కష్టమన్న ప్రచారం సాగుతున్న తరుణంలో తమ ఉనికిని దాడుల ద్వారా గట్టిగా చెప్పే ప్రయత్నం చేస్తుందని మాజీ మావోయిస్టు కీలక నేతలు చెబుతున్నారు. తమ పార్టీని అంత తేలికగా తీసిపారవేయవద్దనే సంకేతాన్ని ప్రభుత్వానికి, ప్రజలకు, అంతర్జాతీయ సమాజానికి ఇచ్చే సందేశాత్మక దాడులుగా చెప్పవచ్చు.మావోయిస్టు పార్టీలోని కీలక నాయకులు పోలీసు బలగాల చేతుల్లో చనిపోతే దానికి ప్రతీకారం తీర్చుకోవడం మావోయిస్టు పార్టీ సిద్ధాంతంలో ఓ భాగం. తమతోపాటు ఎన్నో కష్ట, నష్టాలకోర్చి, ప్రజల కోసం పని చేసే తమ సహచరులను కోల్పోయినందుకు వారికి నివాళిగా ఇలాంటి దాడులు చేసేందుకు మావోయిస్టులు సిద్ధపడతారు. ఈ దాడుల వల్ల పోలీసు బలగాలపైన ఒత్తిడి పెంచడం, తమ ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా దళాలు వ్యూహాత్మకంగా వెనకడుగు వేసేలా చేయడం ఇందులో ప్రధానమైన అంశాలు.తమను రూపుమాపేందుకు భద్రతా బలగాలు అమాయకులైన గిరిజనులను కూడా ఎన్‌కౌంటర్లలో కాల్చి చంపుతున్నాయంటూ, అందుకే ఈ ప్రతీకార దాడులు చేస్తున్నట్లు మావోయిస్టు పార్టీ నేతలు చెబుతుంటారు. ఇది కేవలం తమ నేతలు మాత్రమే కాకుండా, అమాయకమైన అటవీ ప్రాంత ప్రజలను ప్రభుత్వం టార్గెట్ చేస్తుందని చెప్పడం, అందుకోసమే ఈ దాడులని ప్రచారం చేయడం ద్వారా ప్రజల మద్దతును, వారి సానుభూతిని ఆ పార్టీ పొందుతుంది. ఈ వ్యూహంతోనే సిద్ధాంతపరమైన దాడులకు ఆ పార్టీ వ్యూహ రచన చేస్తుంది.పార్టీకి ఎదురుదెబ్బలు తగిలినప్పుడు తమపై భద్రతా బలగాలు పైచేయి సాధించకుండా ఉండేందుకు ఇలాంటి ప్రతీకార దాడులకు మావోయిస్టు పార్టీ సిద్ధపడుతుంది. ఇలాంటి దాడులు పోలీసు బలగాలపై మానసికంగా ఒత్తిడి పెంచే ఉద్దేశంతో చేస్తుంటారు. పోలీసు బలగాలపై మెరుపు దాడులకు దిగడం, భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని మందుపాతరలు పేల్చడం వల్ల పోలీసు బలగాల కదలికలను నియంత్రిస్తారు. కూంబింగ్ ఆపరేషన్లను తాత్కాలికంగా నిలుపుదల చేసే వ్యూహంలో ఇది భాగం.పార్టీకి ఎదురుదెబ్బలు తగిలినా తమ విప్లవం, తమ సిద్ధాంతం సజీవమైనదని ప్రజలకు, మీడియా వర్గాలకు సందేశం ఇచ్చే ఉద్దేశంతో కూడా ఇలాంటి దాడులకు మావోయిస్టు పార్టీ సిద్ధపడుతుంది. తాము చేసే ప్రజా డిమాండ్లు చర్చకు పెట్టేందుకు కూడా ఇలాంటి దాడులు సహకరిస్తాయన్నది మావోయిస్టు నేతల నమ్మకం. పీపుల్స్ వార్ సిద్ధాంతం ప్రకారం విప్లవకారుడు దీర్ఘకాలిక ప్రజా యుద్ధం దిశగా నడవాలి. ఇలాంటి ప్రయాణంలో రాజ్యం నిర్బంధం ఎక్కువ చేసినా, విప్లవకారులను నిర్మూలించే వ్యూహంతో సాగినా సిద్ధాంతపరంగా ముందుకు సాగిపోవాలి, దీర్ఘకాలిక ప్రజా యుద్ధం కోసం సన్నద్ధులుగా ఉండాలి. ఇది వారి సైద్ధాంతిక వ్యూహం.

## లారీని ఢీకొన్న బస్సు? ప్రయాణికులకు గాయాలు

నారాయణపేట జూన్ 12

నారాయణపేట జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. మక్తల్ మండలం బొందల్ కుంట గ్రామ స్టేజి వద్ద తెల్లవారు జామున్న 167 జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వోల్వో బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ఘటనలో 16మంది వరకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తీవ్ర గాయాలైన ముగ్గురిని రాయిచూర్ ఆస్పత్రికి తరలించారు. బస్సు కర్ణాటక లోని శివమొగ్గ నుండి హైదరాబాద్ కు వెళ్తుండగా ప్రమాదం జరిగింది..

## బీఆర్ఎస్ నేతలు శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

హైదరాబాద్ జూన్ 12

బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.. సీఎం పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేటీఆర్ ముఖ్యమంత్రి కూర్చిని గౌరవించాలని మాట్లాడాడు మరి ఇప్పుడు ఆయన బుద్ధి ఏమైందని అన్నారు.

కేటీఆర్ వ్యాఖ్యలు బీఆర్ఎస్ కాంగ్రెస్ శ్రేణులు కొట్లాడుకునే విధంగా ఉన్నాయి. రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ కు విఘాతం కలిగించే విధంగా కేటీఆర్ వ్యాఖ్యలు చేస్తున్నాడు. కింది స్థాయిలో ఉన్న బీఆర్ఎస్ నా కార్యకర్తలు.. కాంగ్రెస్ కార్యకర్తలు కొట్టుకొని శాంతి భద్రతలకు భంగం కలిగించాలని చూస్తున్నారు. ఆ విషయంపై చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశామని అన్నారు.

బాధ్యతాయుత పదవిలో ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన అఫీషియల్ సోషల్ మీడియా హ్యాండిల్ లో ఇలాంటి వ్యాఖ్యలు పోస్ట్ చేశాడు. కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి వ్యవహారాలపై అసెంబ్లీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తాం. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలందరికీ సీఎం.

సీఎంపై వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నా నాయకులు సోషల్ మీడియాలో ఇలాంటి వ్యక్తిగత అనుచిత వ్యాఖ్యలు చేసే వారిపై నియంత్రణ చేయకుంటే.. మేం కూడా మీరు చేసిన స్కాములు అరాచకాలపై సోషల్ మీడియాలో ప్రచారం చేస్తామని అన్నారు.

## యాదాద్రిలో పెరిగిన భక్తుల రద్దీ బస్సులకోసం ఘర్షణ

యాదాద్రి జిల్లా..జూన్ 12

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. కొండపై నుండి కిందికి వెళ్లడానికి బస్సు సౌకర్యం సరిగా లేకపోవడంతో తోపులాట చోటుచేసుకుంది ఒకరిపై మరొకరు భక్తులు దాడి చేసుకున్నారు. వేసవి సెలవులు ముగుస్తుండడంతో యాదాద్రి కి భక్తుల రద్దీ పెరిగింది. స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని అధికారులు సరైన బస్సులు ఏర్పాటు చేయలేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సెలవులకు టాటా... బడులకు బాట

### విద్యార్థులకు పుస్తకాలు,దుస్తులు పంపిణీ

### తొలి రోజున విద్యార్థులకు ఘన స్వాగతం

### పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ

తాండూర్ జూన్ 12తాండూర్ మండల్ లోని చంద్రపల్లి పాఠశాల గురువారం ప్రారంభంఅయ్యింది.విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,దుస్తులు,బ్యాగులు పంపిణీ చేశారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు మొగ్గు చూపడం అభినందనీయమని అన్నారు. ఇంగ్లీష్ మీడియం బోధనతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. తొలిరోజు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు హెడ్‌మాస్టర్, టీచర్లు ఘన స్వాగతం పలికారు. విద్యార్థులకు అర్ధమయ్యేలా విద్యా భోధన చేస్తున్నామని తెలిపారు. మెరుగైన వసతులు కల్పించడంతో పాఠశాలలో అడ్మిషన్లు పెరుగుతున్నాయని అన్నారు.అనంతరం పాఠశాల చైర్మన్ పెండ్యాల చంద్రకళ మాట్లాడుతూ ఇన్నాళ్లు ఆట పాటలు, తాత, అమ్మమ్మ, నానమ్మలతో హాయిగా గడిపిన విద్యార్థులు బడిబాట పట్టేందుకు సన్నద్ధం అవుతున్నారు. వేసవి సెలవుల తర్వాత పుస్తకాలతో కుస్తీ పట్టేందుకు అడుగులు వేస్తున్నారు. అడుగిడుతున్న కొత్త విద్యా సంవత్సరంలో ఎప్పటిలాగే అన్ని పాఠశాలలు పున:ప్రారంభం.బోసిపోయిన బడి గోడలు కొత్త అందాలు సంతరించుకొన్నాయి. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు.దీంతో విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా గురువారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు అన్నారు. సెలవుల్లో ఆటపాటలు..బంధుమిత్రుల ఇళ్లలో కాలక్షేపం చేసిన బాలబాలికలు నేటి నుండి మళ్లీ బడిబాట పట్టనున్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తు ప్రైవేటు పాఠశాలల ఆర్భాటపు ప్రచారాలకు ధీటుగా ఇంటింటికి తిరుగుతు తల్లిదండ్రులను కలిసి పిల్లలను సర్కార్ బడుల్లోనే చేర్పించాల్సిందిగా ప్రచారం సాగించారు అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దర్ శ్రీనివాస్,ఆర్ ఐ పద్మజా,పిల్లల తల్లిదండ్రులు చంద్రకళ,వనిత,

పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## రేణుకను కంట్రోల్ చేయకపోతే కాంగ్రెస్ కే నష్టమా?

ఖమ్మం, జూన్ 12

రేణుకా చౌదరి సీనియర్ రాజకీయ నాయకురాలు. తెలుగుదేశం పార్టీ నుంచి ఎదిగిన ఆమె కొన్నిదశాబ్దాల నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. అయితే ఆమె చేస్తున్న వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు తెచ్చి పెడుతున్నాయి. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ లో జగన్ కు అనుకూలంగా ఆమె చేస్తున్న వ్యాఖ్యలు మారుతున్నాయి. రేణుకా చౌదరి అవుట్ డేటెడ్ రాజకీయ నాయకురాలు. ఆమె ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో ఫైర్ బ్రాండ్. అది కొన్ని దశాబ్దాల క్రితం. అయితే రోజులు గడిచే కొద్దీ ఆమె ఏం మాట్లాడాలో? ఏం మాట్లాడకూడదో తెలియని పరిస్థితుల్లో ఉన్నారు. గాంధీ కుటుంబంతో ఉన్న సత్సంబంధాల కారణంగా రేణుక చౌదరి రాజ్యసభ పదవికి ఎంపికయ్యారు కానీ, లేకుంటే ఆమె రాజకీయ సన్యాసం ఎప్పుడో చేయాల్సి వచ్చేది. రేణుకా చౌదరి తానే మోనార్క్ అని భావించే వ్యక్తి. పాతకాలం నాటి రాజకీయాలు కాదు. ఖమ్మం జిల్లాలో ఆమె కాలుమోపడానికి వీలులేని పరిస్థితులున్నాయి. అక్కడ కొత్తగా ఎదిగిన నేతలు రేణుకా చౌదరిని అడుగడుగునా అడ్డుకుంటున్నారు. మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసులు రెడ్డి వంటి నేతలుండగా ఖమ్మంలో రాజకీయం చేయలేని పరిస్థితులు రేణుకా చౌదరికి ఉన్నాయి. అయితే ఆమె తరచూ ఏదో ఒక వివాదంలో ఉంటూ తాను యాక్టివ్ గానే ఉన్నాననేందుకు ప్రయత్నిస్తుంటారు. రాజ్యసభ పదవిగా ఎంపికయిన తర్వాత రేణుకా చౌదరి ఖమ్మంలో పర్యటించింది కూడా చాలా తక్కువ అనే చెప్పాలి. ఆమె వర్గాలను ప్రోత్సహిస్తుందని, పార్టీకి ఇబ్బందులు కలిగిస్తుందని సొంత పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు. తెలంగాణ రాజకీయాలు చేస్తూ తరచూ రేణుకా చౌదరి ఆంధ్రప్రదేశ్ పాలిటిక్స్ లోనూ వేలు పెడుతుంటారు. అది అనవసర జోక్యం అని ఆమెకు తెలుసు. జగన్ పై చేసిన



వ్యాఖ్యలను పరిశీలిస్తే తెలంగాణలో కాంగ్రెస్ కు అండగా ఉన్న రెడ్డి సామాజికవర్గం ఓటర్లు ఆమెపై ఆగ్రహంతో ఉన్నారు. రేణుకా చౌదరి ఏపీ మాజీ సీఎం జగన్ పై వ్యాఖ్యలు చేసినప్పటికీ ఆ మాటల ఎఫెక్ట్ తెలంగాణ కాంగ్రెస్ పై పడే అవకాశముంది. రేణుకా చౌదరి మాట్లాడిన మాటలు కేవలం జగన్ కు వ్యక్తిగతంగానే కాదు ఏపీలోనూ వైసీపీకి కొంత లాభం చేకూర్చేవిగా ఉన్నాయి. టీడీపీకి సాయం చేయాలన్న ఆలోచనతో ఆమె చేస్తున్న కామెంట్స్ చివరకు చేటు తెచ్చే విధంగా తయారవుతున్నాయని, మొన్నటి ఎన్నికల్లో దూరమైన వర్గాలను కూడా రేణుకా చౌదరి తన మాటలతో జగన్ కు దగ్గర చేస్తున్నారన్న విశ్లేషణలు అయితే బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రేణుకా చౌదరిని కాంగ్రెస్ నాయకత్వం కట్టడి చేయకపోతే పార్టీ తెలంగాణలో నష్టపోయే అవకాశముందని కొందరు కాంగ్రెస్ నేతలు హైకమాండ్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

## కవితక్కను సైడ్ చేసేస్తారా...

హైదరాబాద్, జూన్ 12,

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను పార్టీలో ఎవరూ దరి చేరనివ్వడం లేదు. ఆమెను ఒంటరి చేసినట్లే కనపడుతుంది. ఈ నెల 4వ తేదీన ఇందిరాపార్కువద్ద మహా ధర్నా చేశారు. అదీ కూడా కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇచ్చిందని ఆమె ధర్నాకు దిగారు. తెలంగాణ జాగృతి తరుపున కల్వకుంట్ల కవిత ధర్నాకు దిగారు. అంత వరకూ ఓకే. గతంలో కవిత ఏ కార్యక్రమం చేసినా బీఆర్ఎస్ లోని ముఖ్యమైన నేతలందరూ హాజరయ్యేవారు. తెలంగాణ ఉద్యమం నాటి నుంచి మొన్నటి వరకూ కవిత జాగృతి తరుపున తలపెట్టిన కార్యక్రమానికి నేతలందరూ హాజరై ఆమెకు అండగా నిలిచేవారు. కాని కట్ చేస్తే.. ఇప్పుడు సీన్ మారింది. కల్వకుంట్ల కవిత తన తండ్రి కేసీఆర్ కు ఘాటుగా లేఖ రాయడం, బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేస్తున్నారని ఆఫ్ ది రికార్డులో అన్న మాటలతో నాయకత్వం కూడా ఆమెకు దూరమయింది... కల్వకుంట్ల కవిత కూడా తాను ఒంటరిగానే ప్రయాణం చేసేందుకు సిద్ధమయినట్లు కనపడుతుంది. తెలంగాణ జాగృతి సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించడంతో పాటు తనకు కేసీఆర్ ఒక్కరే నాయకుడని చెప్పడం, జాగృతి తరుపున అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసుకుంటూ వెళుతుండటం కొంత ఇబ్బందికరంగా మారింది. ప్రధానంగా తన సోదరుడు కేటీఆర్ పై ఆమె పరోక్షంగా చేసిన వ్యాఖ్యలతో కుటుంబానికి కూడా ఆమె దూరమయినట్లే కనిపిస్తుంది. ఆమె తన సోదరుడికి దూరం కావాలనే ఈ కామెంట్స్ చేశారు. దీంతో తెలంగాణ జాగృతి నిర్వహించే కార్యక్రమానికి బీఆర్ఎస్ నేతలు ఎవరూ హాజరు కావద్దంటూ అధినాయకత్వం నుంచి మౌఖిక ఆదేశాలు వచ్చాయట. అటు వైపు రాకుండా... అందుకే కవిత ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన ధర్నాకు బీఆర్ఎస్



నేతలు ఎవరూ అటు వైపు చూడలేదు. బీఆర్ఎస్ లో ఉన్న మహిళా నాయకులు, మాజీ మంత్రులు కూడా రాకపోవడంతో కారు పార్టీ నేతలు కవితకు దూరంగానే ఉండాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉండటంతో పాటు కేసీఆర్ ఆదేశాలతోనే కవిత కార్యక్రమానికి నేతలు ఎవరూ హాజరు కాలేదని తెలిసింది. దీన్ని బట్టి చూస్తుంటే కవితకు కారు పార్టీ నుంచి సహకారం ఇక భవిష్యత్ లోనూ అందే అవకాశాలు కనిపించడం లేదు. అదే సమయంలో ఆమెను బీఆర్ఎస్ లో ఒంటరి చేసే ప్రయత్నం ముమ్మరం అయిందని చెప్పాలి. మరి రానున్న కాలంలో అన్నాచెల్లెళ్ల మధ్య వైరం ఏ స్థాయికి వెళుతుందన్నది చూడాలి.

## కాంగ్రెస్ లో ఓవర్ టూ ఢిల్లీయేనా...

హైదరాబాద్, జూన్ 12,

తెలంగాణలో మంత్రి వర్గ విస్తరణ జరిగి నాలుగు రోజులవుతుంది. రెండేళ్ల తర్వాత ఎట్టకేలకు మంత్రి వర్గ విస్తరణ చేపట్టారు. అదీ ఆరు పోస్టులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ లో ఖాళీగా ఉంటే మూడు పోస్టులను భర్తీ చేయగలిగారు. అదీ సామాజిక న్యాయం కోణంలో మూడు పోస్టులను భర్తీ చేశారు. ఎస్సీ మాల సామాజికవర్గం నుంచి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎస్సీ మాదిగ సామాజికవర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్, బీసీ సామాజికవర్గానికి చెందిన వాకిటి శ్రీహరి మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ నెల 8వ తేదీన రాజ్ భవన్ లో ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రులు ప్రమాణ స్వీకారం చేసి నాలుగు రోజులవుతున్నప్పటికీ ఇప్పటి వరకూ మంత్రులకు శాఖలను కేటాయించలేదు.మంత్రులకు శాఖలకు కేటాయింపు విషయంలో కూడా ఢిల్లీ వైపు చూస్తే ఎలా? అని ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మంత్రి వర్గంలో ఎవరిని తీసుకోవాలన్నది హైకమాండ్ నిర్ణయం తీసుకుంటే పరవాలేదు కానీ, శాఖల కేటాయింపులో కూడా పార్టీ అధినాయకత్వం జోక్యం ఏంటన్న ప్రశ్నలు సర్వత్రా వినిపిస్తున్నాయి. గతంలో ఎన్నడూ ఈ పరిస్థితి లేదంటున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు ప్రతి చిన్న అంశానికి ఢిల్లీపై ఆధారపడలేదన్న విషయాన్నిగుర్తు చేస్తున్నారు. హైకమాండ్ పెత్తనం ఇటీవల కాలంలో ఎక్కువయిందన్న కామెంట్స్ సొంత పార్టీ నేతల నుంచే వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రికి కనీసం ఫ్రీ హ్యాండ్ ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదని సెటైర్లు సోషల్ మీడియాలో కనపడుతున్నాయి.. మంత్రులకు శాఖలకు కేటాయింపు సహజంగా ముఖ్యమంత్రి విచక్షణాధికారానికి వదిలేయాలి. ఎవరు ఆ శాఖను సమర్ధవంతంగా చేయగలరన్నది ముఖ్యమంత్రి నిర్ణయించుకుని ఆ శాఖలను కేటాయిస్తారు. కానీ శాఖల కేటాయింపు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు రోజుల నుంచి ఢిల్లీలో పడిగాపులు కాయమేంటని విపక్షాలు సూటిగా ప్రశ్నిస్తున్నాయి. రాష్ట్ర అభివృద్ధి, అవసరాలు ముఖ్యమంత్రికి వదిలేస్తే ఏదైనా నిర్ణయాలు తీసుకుంటారు. అంతే తప్పించి ప్రతి చిన్న విషయానికి ఢిల్లీ వైపు చూడాలంటే ఎలా? అని కొందరు నెట్టింట ప్రశ్నిస్తున్నారు. మూడు రోజుల పాటు పాలనను పక్కన పెట్టి ముఖ్యమంత్రి ఢిల్లీలో ఉండటాన్ని తప్పు పడుతున్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను మంత్రులకు శాఖలకు కేటాయింపు కోసం కాదని చెబుతున్నప్పటికీ అది నమ్మశక్యంగా లేదు. మూడు రోజుల నుంచి ఢిల్లీలో ఉన్నది కులగణన కోసమంటే ఎవరు నమ్ముతారని, ఉత్తమ్, భట్టిని ఎందుకు పిలిచారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆదివారం కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తే సోమవారం ఉదయంపది గంటల వరకూ ముఖ్యమంత్రి హైదరాబాద్ లోనే ఉన్నారు. మరి ఎందుకు శాఖలను కేటాయించలేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సాధారణంగా ప్రమాణ స్వీకారం చేసిన సాయంత్రానికే మంత్రులకు శాఖలను కేటాయించే వారని కొందరు గుర్తు చేస్తున్నారు. ప్రతి చిన్న విషయంలో ఢిల్లీ జోక్యం కూడా సరికాదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన...

జయశంకర్ భూపాలపల్లి

పేదలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. టేకుమట్ల మండల కేంద్రంతో పాటు సుబ్బక్కపల్లి, అంకుషాపూర్, రామకృష్ణాపూర్(టీ), ఆశిరెడ్డిపల్లి, పంగిడిపల్లి, పెద్దంపల్లి, వెలిశాల, రాఘవాపూర్, రామకృష్ణాపూర్(వీ), వెంకట్రావ్పల్లి(బీ), ఎంపేడు, వెల్లంపల్లి, కుందనపల్లి, గుమ్మడవెల్లి, ఆరెపల్లి, దుబ్యాల, రాఘవరెడ్డిపేట గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్, ఎంపీడీఓ, ఎమ్మార్వో లతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మంజూరీ పత్రాలను అందజేశారు. మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే ముందుగా ఇందిరమ్మ ఇళ్ల పైలట్ గ్రామమైన టేకుమట్ల లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న మాచర్ల సంధ్య - రాజేష్ లకు చెందిన నూతన గృహప్రవేశ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం వెంకట్రావ్ పల్లి(బీ) గ్రామంలో జరిగిన భూ భారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అనంతరం పలు గ్రామాల్లో సీసీ, గ్రావెల్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం గరిమిళ్లపల్లి, వెలిశాల గ్రామాల్లో పల్లె దవాఖానాలను ప్రారంభించారు. సుబ్బక్కపల్లి, పంగిడిపల్లిలో అంగన్వాడీ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.

పంగిడిపల్లిలో ఎగ్ బిర్యానీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్...

టేకుమట్ల మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పంగిడిపల్లి గ్రామంలోని అంగన్వాడి - 2 సెంటర్లో జిల్లా సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్ బిర్యానీ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పిల్లలకు ఎమ్మెల్యే ఎగ్ బిర్యానీ ని వడ్డించారు. అంతకుముందు సుబ్బక్కపల్లి గ్రామంలో అమ్మమాట - అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్నారులకు మంచి పౌష్టికాహారం అందించాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఎగ్ బిర్యానీలను ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి వారానికి రెండుసార్లు ఎగ్ బిర్యానీ అందించనున్నట్లు తెలిపారు. మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. చిన్నారులకే కాకుండా గర్భిణీలు, బాలింతలకు కూడా మంచి పౌష్టికాహారం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## మీ సేవా కేంద్రాల ద్వారా పారదర్శకమైన సేవలు అందించాలి

జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల మండలంలో గురువారం మీ సేవా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాల ద్వారా అందించే సేవలు, సౌకర్యాలను పరిశీలించారు. మీ సేవా కేంద్రాల నిర్వాహకులు సమయ పాలన పాటించాలని, మీ సేవా కేంద్రాల అందించే సేవలకు ప్రభుత్వం నిర్దేశించిన రుసుము మాత్రమే తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఏవైనా సమస్యలున్నట్లయితే సంబంధిత అధికారులకు తెలియచేయాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాలు ప్రధాన విధి అని అన్నారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించిన ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాలకు సేవల కోసం వచ్చిన ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## నిరంతర యజ్ఞంగా టిటిడి అన్నప్రసాద వితరణ దాత రూ. 44 లక్షలతో రోజంతా అన్నప్రసాద వితరణ రోజుకు 2.5 లక్షల మందికి అన్నప్రసాద వితరణ

తిరుమల, తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు టిటిడి నిరంతర యజ్ఞంగా అన్నప్రసాద వితరణ ఉచితంగా చేస్తోంది. 1985, ఏప్రిల్ 6న శ్రీవేంకటేశ్వర నిత్యాన్నదానం పథకాన్ని అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చేతులమీదుగా టిటిడి ప్రారంభించింది. తదుపరి 1994, ఏప్రిల్ 1న శ్రీవేంకటేశ్వర నిత్యాన్నదానం ట్రస్టుగా, తర్వాత దీనిని శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుగా నామకరణం చేశారు. మొదటగా తిరుమలలో కల్యాణకట్ట ఎదురుగా గల పాత అన్నదానం కాంప్లెక్స్‌లో అన్నదానం జరిగేది. ఇప్పటి వరకు శ్రీ వైంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ కు దాతలు దాదాపు రూ. 2,190 కోట్ల విరాళాలను అందించారు. ఎందరో దాతలు ఇచ్చిన నిధులతో నిర్విరామంగా అన్నప్రసాద వితరణ సాగుతోంది.

వ్యక్తిగతంగా దాతల పుట్టిన రోజు, దాతల కుటుంబ సభ్యుల పేర్లతో, దాతల ట్రస్ట్ లు, కంపెనీల పేరుతో రూ.44 లక్షలు అందించవచ్చు. శ్రీవారి పుట్టిన రోజు అయిన శ్రవణా నక్షత్రం, శ్రీ పద్మావతీ అమ్మవారి పుట్టిన రోజు అయిన ఉత్తరషాడ నక్షత్రం, పంచమితీర్థం, వైకుంఠ ఏకాదశి, శ్రీవారి, శ్రీపద్మావతీ అమ్మవారి ప్రత్యేక రోజులలో కూడా దాతలు విరాళంగా అందించవచ్చు. రూ. 44 లక్షలు అందించి దాతలు స్వయంగా భక్తులు ప్రత్యేకంగా అన్నప్రసాదాలు వడ్డించే అవకాశాన్ని టిటిడి కల్పించింది. విరాళం అందించే దాతల పేరును తిరుమల వెంగమాంబ అన్నప్రసాద భవనంలోని డిస్ ప్లే బోర్డులో ప్రదర్శిస్తారు.

## స్కూల్ బస్సులపై ఆర్టీయే తనిఖీలు

రంగారెడ్డి

స్కూల్ బస్సుల పై రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ కొరడా ఝుళిపించారు. స్పెషల్ రైడ్స్ నిర్వహించారు. గురువారం నుండి పాఠశాలలు ప్రారంభం కావడం తో విద్యార్థులను తరలించే స్కూల్ బస్సు పై ఫోకస్ చేసారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. బస్సు ఆర్సీ, పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్నేస్, బీమాలను పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా హ్యాండ్ బ్రేక్స్, అగ్నిమాపక యంత్రాలు, మెడికల్ కిట్లను తనిఖీ చేస్తున్నారు. 60 ఎళ్ళు పై బడిన డ్రైవర్ లపై సీరియస్ గా వ్యవరిస్తున్నారు. రాజేంద్రనగర్, అరమఘర్, అప్పా జంక్షన్, శంషాబాద్, షాద్నగర్ చేవెళ్ల, మియాపూర్ లో తనిఖీలు కొనసాగుతున్నాయి.

## నటి కల్పితపై కేసు నమోదు

హైదరాబాద్

గచ్చిబౌలి పోలీసులు సినీనటి కల్పికపై కేసు నమోదు చేసారు. 324(4),352,351(2) బిఎన్ఎస్ ఆక్ట్ ప్రకారంగా కేసులు నమోదు చేసారు. గత నెల 29న ప్రిజం పబ్ లో బిల్ పే చేయకుండా సిబ్బంది పట్ల కల్పిత అసభ్యంగా ప్రవర్తించింది. ప్లేట్స్ విసిరేయడం, సిబ్బందిని బాడీ షేమింగ్ చేయడం, బూతు పురాణాలు తిట్టినందుకు ప్రిజం పబ్ యాజమాన్యం ఫిర్యాదు చేసింది. పోలీసుల సమక్షంలోనే హంగామా సృష్టించింది అంటూ ఫిర్యాదు చేసింది

## భారీ వర్షాలకు పలు ప్రాంతాలు జలమయం

హైదరాబాద్

నగరంలో గురువారం తెల్లవారుజామున ఏకధాటిగా కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. లింగంపల్లి, చందానగర్, మియాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి కింద భారీగా చేరిన వరద నీరు తో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. బ్రిడ్జి కింద చేరిన వరదనీటిలో రెండు కార్లు నిలిచిపోయాయి. లింగంపల్లి తారానగర్ లోని పోచమ్మ టెంపుల్ లోకి వరదనీరు చేరింది. ఇటీవలే లక్షల రూపాయలు ఖర్చు చేసి వరదనీరు చేరకుండా జీహెచ్ఎంసీ అధికారులు మరమ్మతులు చేసినా ఉపయోగం లేకుండా పోయింది... ఎప్పటిలాగే వాహనదారులకు కష్టాలు తప్పడం లేదు.

## పరవాడ ఘటనపై హోం మంత్రిగ్భ్రాంతి

అనకాపల్లి

పరవాడ ఫార్మాసిటీలో ప్రమాదంపై హోం మంత్రి అనిత స్పందించారు. ఎస్ఎస్ ఫార్మా కంపెనీలో విషవాయువులు లీక్ పై హోం మంత్రి ఆరా తీసారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇద్దరు కార్మికులుమృతి చెందడం పట్ల హోంమంత్రి అనితగ్భ్రాంతి వ్యక్తం చేసారు. విషవాయువు పీల్చి అస్వస్థతకు గురైన బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

## ఎర్రచందనం ముద్దాయిపై పీడీ యాక్ట్

### ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న టాస్క్ ఫోర్స్

ఎర్రచందనం అక్రమ రవాణాకు చెందిన పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్న తమిళనాడుకు చెందిన అజిత్ బాబు ఎలియాస్ అజిత్ పై టాస్క్ ఫోర్స్ అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడమే కాకుండా, నమోదైన కేసులను నిరూపించే విధంగా దర్యాప్తు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గత ఐదేళ్లుగా 10కంటే ఎక్కువ కేసుల్లో ఎర్రచందనం అక్రమ రవాణా వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న అజిత్ బాబు ఎలియాస్ అజిత్ (22)పై పీడీ యాక్ట్ అమలుకు టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు సిఫారసు చేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ , అతనిపై పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యక్తి ఎర్రచందనం కొల్లగొట్టడుతూ, వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరాలు చేస్తూ ప్రజాజీవనానికి అటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. పీడీ యాక్ట్ అమలులో భాగంగా నిందితుడిని కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధకంలో భాగంగా పీడీ యాక్ట్ అమలు చేయడానికి వెనుకాడబోమని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ హెచ్చరించారు. ఎర్రచందనం కేసుల్లో ఇప్పటికే అనేక మందికి శిక్షలు పడ్డాయని గుర్తు చేశారు. యువత ఎర్రచందనం అక్రమ రవాణాకు ప్రయత్నించి వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చెప్పారు. స్మగ్లర్లకు శిక్ష పడటంతో పాటు వారి ఆస్తులు కూడా జప్తు చేసుకో పడతాయని తెలియజేసారు.

## ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వరరావు ను అభినందించిన కృష్ణా జిల్లా ఎస్పీ

మచిలీపట్నం

ఎస్పీ కార్యాలయంలో బుధవారం కృష్ణా జిల్లా క్రైమ్ మీటింగ్ సందర్భంగా, జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులకు నగదు రివార్డులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడి చలానాలు విధించబడి ఎప్పటి నుండో మరుగునపడి ఉన్న 1927 చలానాలను వసూలు చేయడం ద్వారా సుమారు రూ. 32 లక్షల నగదు ప్రభుత్వ ఖజానాకు జమ చేశారు.

# ఎకరాకు 4 కోట్లు ఇవ్వాల్సిందే

వరంగల్, జూన్ 12,

హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ వద్ద నాగ్‌పూర్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ జాతీయ రహదారి పనులను బుధవారం భూనిర్వాసితులు అడ్డుకున్నారు. బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తేనే తమ భూములను రహదారి నిర్మాణానికి ఇస్తామని రైతులు స్పష్టం చేశారు. నష్టపరిహారంపై స్పష్టత వచ్చే వరకు తమ భూముల్లోకి అడుగుపెట్టవద్దంటూ అధికారులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు. పరకాల ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా.. రైతులు వినకపోవడంతో పోలీసు బందోబస్తు మధ్య పనులు కొనసాగించారు.పనులు జరుగుతుండగా ఎక్స్‌కవేటర్లకు అడ్డుగా వచ్చిన రైతులను పోలీసులు అదుపులోకి తీసుకుని, అనంతరం వదిలేశారు. కోర్టు నుంచి స్టే ఉన్నప్పటికీ అధికారులు పనులను పట్టించుకోకుండా చేపడుతున్నారని నిర్వాసితులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. సంవత్సరానికి రెండు పంటలు పండే సారవంతమైన భూముల మధ్య నుంచి రహదారి వెళ్తుంటే, తమ వ్యవసాయం, జీవనాధారం ఎలా? అని ప్రశ్నించారు. ఎకరాకు రూ.4 కోట్లు చెల్లిస్తేనే తమ భూములిస్తామని, లేదంటే న్యాయపోరాటం చేస్తామని నిర్వాసితులు తేల్చి చెప్పారు.నాగ్‌పూర్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ నిర్మిస్తున్నారు. ఈ ఎక్స్‌ప్రెస్ వే మొత్తం పొడవు సుమారు 405 కిలోమీటర్లు. ప్రస్తుతం నాలుగు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే కాగా.. భవిష్యత్తులో ఆరు లేన్లకు విస్తరించే అవకాశం ఉంది. సుమారు రూ. 14,000 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్, వర్ధా, చంద్రపూర్ జిల్లాల మీదుగా తెలంగాణలోని అసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం మీదుగా దాదాపు 306 కి.మీ మేర నిర్మిస్తున్నారు. ఖమ్మం నుంచి ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా జక్కంపూడి వరకు నిర్మిస్తున్నారు.భూసేకరణ ప్రక్రియ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటూ సాగుతోంది. తెలంగాణలో భూనిర్వాసితులు నష్టపరిహారంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భూపాలపల్లి జిల్లాలో ఎకరాకు రూ. 20 లక్షల నుంచి రూ. 27 లక్షల దాకా నష్టపరిహారం ఇచ్చేందుకు ఔఊంఎ అంగీకరించింది. అయితే హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ వంటి ప్రాంతాల్లో రైతులు ఎకరాకు రూ.4 కోట్లు డిమాండ్ చేస్తూ రైతులు పనులను అడ్డుకుంటున్నారు. కోర్టు స్టే ఉన్నప్పటికీ పనులు చేపట్టారని కొందరు రైతులు ఆరోపిస్తున్నారు.

# రేవంత్ త్యాగాలకు సిద్ధపడుతున్నారా...

హైదరాబాద్, జూన్ 12,



ముగ్గురు మంత్రులు ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో.. వారికి ఏ శాఖలు కేటాయిస్తారు అనేది ఆసక్తికరంగా మారింది. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక స్పష్టత ఇచ్చారు. ఆయన ఢిల్లీ టూర్లో కూడా ఇదే విషయాలపై మాట్లాడారు. తనను కలిసిన మీడియా ప్రతినిధులతో రేవంత్ రెడ్డి పలు అంశాలను వెల్లడించారు. కొత్తగా మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన వారికి ఏ శాఖల కేటాయిస్తారని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. దానికి రేవంత్ రెడ్డి సూటిగా సమాధానం చెప్పారు. సుత్తి లేకుండా అసలు విషయాన్నీ వెల్లడించారు. " సీనియర్ మంత్రుల శాఖలో ప్రస్తుతానికి మార్పులు లేవు.. వస్తున్నా వద్ద ఉన్న 11 శాఖలలో కొన్నింటిని కొత్త మంత్రులకు ఇస్తాను. నా వద్ద హోమ్, మున్సిపల్, స్పోర్ట్స్, ఎడ్యుకేషన్ వంటి కీలకమైన 11 విభాగాలు ఉన్నాయి.. వాటిలో కొన్నిటిని కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గరికి ఇస్తాను.. అయితే ఇప్పటికే వారికి శాఖల కేటాయింపు జరిగిందని" రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారు.ముఖ్యమంత్రి వద్ద హోమ్ శాఖ, మున్సిపల్ శాఖ, విద్యాశాఖలు ఉన్నాయి. పని ఒత్తిడి వల్ల ఈ మూడు శాఖలను ఆయన ముగ్గురు మంత్రులకు ఇస్తారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే అధిష్టానం భట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డికి వర్తమానం పంపించి.. హస్తినకు పిలిపించుకుంది. వారితో చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. ఫలితంగా శాఖలను వారికి ఇచ్చే విషయంలో అధిష్టానం ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ముఖ్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి దగ్గర ఉన్న 11 శాఖల్లో కీలకమైన మూడింటిని కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు ఇస్తారని తెలుస్తోంది.." ముఖ్యమంత్రి దగ్గర 11 శాఖలు ఉన్నాయి. అందులో కీలకమైన శాఖలను ముగ్గురు మంత్రులకు ఇవ్వడానికి అధిష్టానం సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇదే పూర్తయితే కనుక ఆ శాఖలకు పూర్తిస్థాయిలో మంత్రులు వస్తారు. ఇప్పటికే ఆ శాఖలలో జరుగుతున్న వ్యవహారాల వల్ల ప్రభుత్వానికి ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడుతోంది. ఆ శాఖలకు మంత్రులు గనుక వస్తే పెద్దగా ఇబ్బంది ఉండదు.. ఆ శాఖలకు గత బడ్జెట్లో ప్రభుత్వం కేటాయింపులు కూడా భారీగానే జరిపింది కాబట్టి.. అభివృద్ధి కార్యక్రమాలు జరపడానికి ఆస్కారం ఉంటుందని" కాంగ్రెస్ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. అయితే రేవంత్ రెడ్డి తీసుకున్న సంచలన వల్లే ముగ్గురు మంత్రులకు శాఖలు వచ్చాయని గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే మలిదశలో మంత్రివర్గ విస్తరణ ఉన్న నేపథ్యంలో వారికి ఎటువంటి శాఖలు కేటాయిస్తారు.. అందులో ఎంతమంది సీనియర్ నాయకులకు స్థానం కల్పిస్తారు అనేది ఆసక్తికరంగా మారింది.

# బీజేపీ లో ఉండి బీసీలను మోసం చేయాలని చూస్తున్న ఆర్ కృష్ణయ్య

హైదరాబాద్ జూన్ 12

బీజేపీ లో ఉండి ఆర్ కృష్ణయ్య బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ విమర్శించారు. బుదవారం గాంధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ 42 శాతం బిసి రిజర్వేషన్ కు సంబంధించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెచ్చిన జిఓ ను కోర్టు కొట్టేస్తే ఆర్ కృష్ణయ్య బిల్లును అమిత్ షా తో మాట్లాడి 9 వ షెడ్యూల్ లో పెట్టించగలడా? అని సవాల్ విసిరారు. 40ఏండ్ల నుండి బిసిల రిజర్వేషన్ కోసం పోరాడి ఎందుకు రిజర్వేషన్ సాధించలేదు ప్రశ్నించిన మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్లోకల్ బాడీ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలి అని ఆర్ కృష్ణయ్య అంటుండురిజర్వేషన్ మీద ప్రత్యేక ఊ విడుదల చేయాలని అంటుండులేదంటే గాంధీ భవన్ ను ముట్టడి చేస్తాం ధర్నా చేస్తాం అంటుండుఉనీ ను కోర్టు కొట్టేస్తే ఆర్ కృష్ణయ్య బిల్లును 9బిష్ట్ర షెడ్యూల్ లో పెట్టించగలడా?జవాబు చెప్పాలని డిమాండ్ చేసారు. దామాషా ప్రకారం బిసి లకు హక్కులను కల్పించాలని రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చిందురాహుల్ గాంధీ ఒత్తిడి వలనే కేంద్రంలో బీజేపీ కులగణన చేస్తున్నదని ఆర్ కృష్ణయ్య ఒప్పుకోవాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపిన మన్నారు.ఆర్ కృష్ణయ్య కు చిత్త శుద్ధి ఉంటే బీజేపీ ఎంపీ గా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బిల్లును 9బిష్ట్ర షెడ్యూల్ లో పెట్టించాలిలేదంటే కాంగ్రెస్ పై విమర్శలు మానుకోవాలి1992 లో ఇంద్ర సహని వర్సెస్ కేంద్ర ప్రభుత్వం కేసులో 50శాతం దాటకుడదని కావ్ విధించారు2006 లో నాగరాజు కేసులో ప్రమోషన్స్ కు కూడా 50శాతం మించకూడదని చెప్పారుఎన్టిఆర్ హాయంలో 32శాతం రిజర్వేషన్ ఉందిసీఎం రేవంత్ రెడ్డి కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తుండు అనీ గ్రహించాలన్నారు.

## స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి , కమిషనర్ మౌర్య

తిరుపతి, జూన్ 12,

ఒకటవ డివిజన్ పరిధిలోని పద్మావతినగర్ లో నిర్మించిన ఎంపిపి స్కూల్ ను బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ నారపురెడ్డి మౌర్య ప్రారంభించారు. స్కూల్ ఆవరణను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్డీఏ కూటమి వచ్చిన వెంటనే స్కూల్ పనులు ప్రారంభించి ఏడాది లోపే ప్రారంభించుకోవడం విద్యకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. విద్యారంగాన్ని అభివృద్ధిపరిచి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం కింద ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యాసామాగ్రిని విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్నదని ఆయన తెలిపారు. పేదరికం చదవుకు అడ్డు రాకూడదని తల్లికి వందనం పథకాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రశేపెట్టిందని ఆయన చెప్పారు. ఈ పథకం నిధులను నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతలకు గురువారం స్కూల్స్ ప్రారంభం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం జమ చేస్తుందని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకాన్ని అమలు చేస్తూ డ్రాప్ అవుట్స్ ను పూర్తిగా నియంత్రించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కాగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ తిమ్మినాయుడుపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్డు వేయడంతో స్కూల్ భవనం తొలగించారని అన్నారు.

అందుకు ప్రత్యామ్నాయంగా చింతలచేను వద్ద స్కూల్ నిర్మించాలని అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మండల పరిషత్ స్కూల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసి ప్రారంభించామని అన్నారు. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు 60 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వీరందరి ఒక్కో క్లాస్ కు ప్రత్యేకంగా ఒక్కో గది ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ అన్నా అనిత, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.రమణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

========================

## మిట్టపల్లి కేజీబీవీని సందర్శించిన మంత్రి పొన్నం

సిద్దిపేట జూన్ 12,

వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి కేజీబీవీ పాఠశాల ను మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసారు. స్కూల్ లో అల్పాహారం ,భోజనం ఎలా ఉంది పాఠశాలలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ విద్య వ్యవస్థలో మార్పు రావాలని 2009-14 మధ్య కస్తూర్బా పాఠశాల ఉమండలానికి ఒక మోడల్ స్కూల్ లు ఏర్పాటు చేసుకున్నాం.

ప్రభుత్వం పక్షాన ఈరోజు విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా దాదాపు 25 వేల పాఠశాలలు ప్రారంభం అయ్యాయి. పాఠశాల ప్రారంభం సందర్భంగా ప్రభుత్వం పక్షాన శుభాకాంక్షలు. పాఠశాలలకు ప్రభుత్వం తరుపున మౌలిక సదుపాయాలు, పుస్తకాలు, యూనిఫాం అందిస్తున్నాం. ప్రభుత్వం డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచాం. నూతన అధ్యాపకుల నియామకాలు ఉ బదిలీలు ప్రమోషన్లు అందించామని అన్నారు.

## పార్టీని వీడను

నల్లగొండ జూన్ 12,

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రధాన అనుచరుడు గుమ్మల మోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అధికారం ఉన్నా, లేకున్నా కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటే ఉన్నా. టిపిసిసి ఉపాధ్యక్ష పదవి నాకు వద్దని అన్నారు. తాను జిల్లా కేంద్రంగానే పార్టీకి సేవ చేస్తా. గాంధీ భవన్ వెళ్లలేను. డీసీసీ జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే.. పార్టీకి సేవ చేసుకుంటా. రాజీనామా చేశారంటూ సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు అవాస్తవం. మంత్రి కోమటిరెడ్డిని, కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని అన్నారు.

## గవర్నర్ పర్యటనలో ఎస్సై ఓవరాక్షన్

యాదాద్రి. జూన్ 12,

యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో గవర్నర్ ప్రోగ్రాం సందర్భంగా స్థానికులపై మరియు మీడియా ప్రతినిధులు విధినిర్వహణలో వీడియో తీస్తున్న క్రమంలో స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి అసభ్య కరమైన భాషను మాట్లాడుతూ స్థానికులపై బెదిరింపులకు పాల్పడ్డాడు.ఈ సందర్భంగా సంచార జాతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మందుల యాదగిరి మాట్లాడుతూ పోచంపల్లి లో గవర్నర్ ప్రోగ్రాం కి వచ్చిన నన్ను ఎముకలు పగాలగోడతాని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు

## పాఠశాల అవరణాలు శుభ్రం..తాగినీటి కల్పన

మెట్ పల్లి జూన్ 12,

జగిత్యాల జిల్లా మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలను పరిశుభ్రతగా ఉండేలా అధికారులు సిబ్బందితో కలిసి శుభ్రం చేయించారు. మొన్నటి వరకు పాఠశాలలు మూసి ఉండడంతో చెత్తాచెదారము నిండి పోవడంతో పారిశుధ్య కార్మికులచే చెత్త చెదారం ను ఎత్తించారు. చెట్ల కొమ్మలు విరిగిపడ్డవి తొలగించారు. గడ్డి, పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో వాటిని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాల ఆవరణ పాఠశాలలను శుభ్రం చేయిస్తున్నామని తాగునీటి సౌకర్యాలు కల్పిస్తున్నామని పురపాలక కమిషనర్ మోహన్ తెలిపారు. ప్రతి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచేలా చూసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నామని మండల విద్యాధికారి చంద్రశేఖర్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు పనులు వెంటనే ప్రారంభించాలి

సిద్దిపేట జూన్ 12,

హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు సింగపాక మల్లవ్వ ఇంటి నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ భూమిపూజ చేసారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు తనకు మంజూరు అయినందుకు సింగపాక మల్లవ్వ ఆనందంతో కంటతడి పెట్టింది. లమంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం లో ప్రతి నియోజకవర్గం కు 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక స్థోమత లేని వారికి మహిళా సంఘాల నుండి లక్ష రూపాయల రుణం అందజేయడం జరుగుతుంది. ప్రతి ఇందిరమ్మ ఇళ్లకు 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా ఇవ్వబడుతుంది. ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇల్లు పనులు వెంట వెంటనే ప్రారంభించాలి. ప్రభుత్వం ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంది. గ్రామంలో ఉన్న పెద్దలు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే వారికి సహకరించాలి ఇల్లు కట్టి చూడు పెళ్లి చేసి చూడు అంటారు అందరూ ఇల్లు పూర్తి చేసుకోవాలి. 10 ఏళ్లలో డబుల్ బెడ్ రూంల కోసం ఎదురు చూశారు. నియోజకవర్గం మొత్తం 400 డబుల్ బెడ్ రూం లు కూడా ఇవ్వలేదని అన్నారు.

## ఇద్దరు ఎస్సైల పై వేటు

తిరుపతితిరుపతి జిల్లాలో దారితప్పిన అధికారులపై ఎస్పీ హర్షవర్ధన్ రాజు కొరడా ఝుళిపించారు. పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పాకాల ఎస్ఐ సంజీవ రాయుడు, వెంకటగిరి ఎస్ఐ సుబ్బారావును బాధ్యతల నుంచి తప్పించారు. వారిని వీఆర్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటెలిజెన్స్, ఎస్పీ నివేదికల ఆధారంగా మరికొందరిపై వేటుకు సిద్ధమైనట్లు సమాచారం.

# టీటీడీ టికెట్లు వాట్సాప్‌లో ఇలా చిటికెలో బుక్ చేసుకోండి... స్టెప్ బై స్టెప్

తిరుపతి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 12: ఆంధ్రప్రదేశ్ సర్కారు వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించి అనేక రకాల సేవలను అందిస్తున్న విషయం తెలిసిందే.క్రమంగా మరిన్ని సేవలను ఇందులో చేర్చుతున్నారు. తాజాగా, టీటీడీకి సంబంధించి నాలుగు సేవలను వాట్సాప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి తెచ్చారు. స్లాటెడ్ సర్వదర్శన టోకెన్ సెంటర్స్ సమాచారంతో పాటు ప్రస్తుతం ఎన్ని టికెట్లు అందుబాటులో ఉన్నాయి. సర్వ దర్శనం క్యూలైన్ ఏ మేరకు ఉంది. శ్రీవారి దర్శనానికి ఎన్ని గంటలు పడుతోంది. శ్రీవాణి టికెట్లకు సంబంధించిన సమాచారం వంటివి దీని ద్వారా భక్తులు తెలుసుకోవచ్చు. రూమ్స్ కోసం డిపాజిట్ రీఫండ్ వివరాల వంటి సమాచారం కూడా అందుకోవచ్చు. టికెట్లు ఇలా బుక్ చేసుకోవచ్చు...9552300009




వాట్సాప్ నంబర్‌ను మీ మొబైల్‌లో సేవ్ చేసుకోండి. వాట్సాప్ తెరిచి ఆ నంబర్‌కు "జై శ్రీరామ్" మెసేజ్ పంపండి. మీకు కావాల్సిన సేవలను ఎంచుకోండి.అందుబాటులో ఉన్న ఆప్షన్ల నుంచి "ఆలయ బుకింగ్ సేవలు" ఎంచుకోండి. దర్శన టిక్కెట్లు, సేవా రిజర్వేషన్లు, వసతి, ఇతర సేవలను బుక్ చేసుకోవడానికి చాట్‌బాట్ సూచనలు ఇస్తుంది. స్లాటెడ్ సర్వదర్శనంతో పాటు సర్వ దర్శనం, శ్రీవాణి కౌంటర్ స్టేటస్ డిపాజిట్ రీఫండ్ లైవ్ స్టేటస్ ఆప్షన్లు ఉంటాయి. వాట్సాప్‌లో బుకింగ్ వివరాలను అందుకుంటారు. దాన్ని డౌన్‌లోడ్ చేసి ప్రింట్ తీసుకోండి.

# నేర నిరూపణ లో సరికొత్త టెక్నాలజీ

**-నేటి నుంచి నిర్మల్ జిల్లా వ్యాప్తంగా నేరగాళ్ల విషయంలో సరికొత్త టెక్నాలజీ అంబిస్ ను ఉపయోగిస్తున్నాం.**

**-జిల్లా వ్యాప్తంగా 12 పోలీసు స్టేషన్ లకు అంబిస్ టెక్నాలజీ పరికరాలను పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ జి జానకి షర్మిల.**



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 12: నిర్మల్ జిల్లా ప్రస్తుత టెక్నాలజీ యుగం లో నేరగాళ్లు తెలివి మీరుతున్నారు, దర్యాప్తు అధికారులకు చిక్కకుండా ఎత్తు కు పై ఎత్తులు వేస్తున్నారు, గతం లో వేలి ముద్రల ఆధారంగానే నేర దర్యాప్తు చేసేవారు, కానీ ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక అంబిస్ టెక్నాలజీ తో కాలి ముద్రలు, ఐరిస్, ముఖ కవళికలు, ఎత్తు, బరువు చేతి రాత, ఇలా ప్రతి విషయాన్ని నమోదు చేయవచ్చు.జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా వ్యాప్తంగా మొత్తం12 పోలీసు స్టేషన్లకు ఈ అంబిస్ పరికరాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గతంలో అఫిజ్ టెక్నాలజీ ఉపయోగించి లైవ్ స్కానర్ ద్వారా నేరగాళ్ల వేలిముద్రలు,అర చేతి ముద్రలు మాత్రమే తీసుకునేవాళ్ళం ,కానీ ఇప్పటి నుండి అత్యాధునిక టెక్నాలజీ అయిన అంబిస్ ను ఉపయోగించడం జరుగుతుంది,ఈ అంబిస్ టెక్నాలజీ లో డెల్ ఆప్టిప్లెక్స్ ఆల్ ఇన్ వన్ 7420(సిస్టమ్), ఐరిస్ స్కానర్ బి.ఎమ్-20(కళ్ళ స్కానర్),ఎప్సన్ వి 39 స్కానర్(పాద ముద్రల స్కానర్)లాజిటెక్ సి 270 వెబ్ క్యామ్(నేరస్థుల ఫోటోలను నిక్షిప్తం చేసే పరికరం),హెల్త్ సెన్స్ బిఎస్ 161 (ఎలక్ట్రానిక్ వెయ్యింగ్ మెషిన్), ఎమ్.ఎస్.సి.డి(చెకింగ్ పరికరం)పాపిలోన్ పామ్ లైవ్ స్కానర్ పరికరాలను జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిల పంపిణీ చేశారు.ఈ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా నేరగాళ్ళ యొక్క పూర్తి సమాచారం అనగా ముఖ కవళికలు, ఐరిస్ (కళ్లు),ఎత్తు,బరువు, మరియు పాదముద్రల ను తీసుకొని డేటాబేస్ సర్వర్ లో నిక్షిప్తం చేయడం జరుగుతుంది, తద్వారా ఆ నేరగాళ్లు మళ్ళీ ఎప్పుడైన నేరం చేసి పట్టుబడినప్పుడు ఈ అంబిస్ టెక్నాలజీ ఉపయోగించి, నేరగాళ్లను చాలా సులభంగా గుర్తిస్తామని పేర్కొన్నారు.ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ మరియు ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ ట్రైనింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని, ఈ డివైస్ ల వినియోగం గురించి ఎలాంటి సందేహాలున్న ఫింగర్ ప్రింట్ ఇంచార్జి ఏ.ఎస్ఐ కిరణ్ తో నివృత్తి చేసుకోవాలని అన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ ఈ ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ మరియు ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ ల పై నైపుణ్యత కలిగి తమ,తమ పోలీసు స్టేషన్ లలో నమోదు అవుతున్న వివిధ రకాల నేరాలు,సస్పెక్ట్ చెక్ పింగర్ ప్రింట్స్ సేకరించి, కేసుల చేదనకు కృషి చేయాలని సిబ్బంది కి సూచించారు.ప్రతి ఒక్కరూ కూడా తమ విధులలో పూర్తి సాంకేతిక పరిజ్ఞానం తో నిబద్ధతితో పని చేయాలని, తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమన తమ విధుల పట్ల శ్రద్ధవహించి, పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్)ఉపేందర్ రెడ్డి,నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, ఇన్స్పెక్టర్ లు నైలు,ప్రవీణ్ కుమార్, క్రిష్ణ,డి.ఎస్.బి ఇన్స్పెక్టర్ సమ్మయ్య, ఆర్ఐ లు రాం నిరంజన్ రావ్ (అడ్మిన్), శేఖర్, రామక్రిష్ణ, ఎస్ఐ లు, ఆర్ ఎస్సై లు మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాల కూటమి పాలన

తిరుపతి జిల్లా ప్రతినిధి, జూన్ 12, (భారత శక్తి): ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారి ఏడాది అయింది. గత ఏడాది జూన్ పన్నెండో తేదీన ముఖ్యమంత్రిగా చంద్రబాబు, డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ ప్రధాని మోదీ సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. అప్పటికి వారిపై గురుతరమైన బాధ్యత ఉంది. ప్రతిపక్షం లేకుండా ప్రజలు తీర్పిచ్చారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా రాష్ట్రాన్ని గాడినా పెట్టాలని వారు నేరుగా సందేశం ఇచ్చారు. ఎందుకంటే ఒక్క చాన్స్ ఇచ్చిన పాపానికి ఐదేళ్లుగా వారు నానా విధాలుగా దోపిడీకి గురయ్యారు. చివరికి నకిలీ మద్యంతో ఆరోగ్యాన్నీ దోచుకున్నారు. అన్నీ కరెక్ట్ చేయాల్సిన పరిస్థితుల్లో పాలనా పగ్గాలు చేపట్టారు.



::ఏడాదిలో సమూల మార్పులు::

వ్యవస్థలన్నింటినీ ధ్వంసం చేసిన జగన్ రెడ్డి పాలనా నిర్వాకాలను కరెక్ట్ చేసి దారిలో పెట్టడం అంత తేలిక కాదు. తన దోపిడీకి సహకరించేవారిని కమిషన్లు ఇచ్చి కింది స్థాయి నుంచి పై స్థాయి వరకూ అవినీతి వర్గాన్ని తయారు చేసుకున్నారు జగన్. అలాంటి వారిని కదిలించి.. వ్యవస్థల్ని మార్చడానికి చాలా ప్రయత్నాలు చేశారు.

మొదట్లో క్లిష్టంగా ఉన్నా రాను రాను మార్చుకుంటూ వచ్చారు. మద్యం విధానాన్ని మార్చారు. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేలా.. క్వాలిటీ, అంతర్జాతీయ బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చారు. అధికారుల్లో అలసత్వం.. పోలీస్ వ్యవస్థలో జడత్వాన్ని తొలగించారు. ఇప్పుడు సాధారణ పరిపాలన జరుగుతోంది. ఎవరి పని వారు సిన్సియర్‌గా చేసుకుంటున్నారు.

::మెరుగుపడ్డ మౌలిక సదుపాయాలు::

వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాల పాటు ప్రజలకు మౌలిక సదుపాయాలు కూడా కరవయ్యాయి. కేవలం ప్రజల అకౌంట్లలో డబ్బులు వేయడమే తమ టార్గెట్ గా పెట్టుకుని.. అన్ని పథకాలను..పనులను ఆపేశారు. చివరికి రోడ్లపై గుంతలు పడితే పూడ్చలేకపోయారు. ఐదు సంవత్సరాల్లో రోడ్లన్నీ నాశనం అయిపోయాయి. కూటమి ప్రభుత్వం రాగానే ముందు రోడ్లన్నీ బాగు చేయించే మిషన్ ప్రారంభించారు. ఇప్పటికి గ్రామీణ ప్రాంత రోడ్లతో సహా చాలా వరకూ పూర్తి చేశారు. ప్రజల ప్రయాణాలు సాఫీగా సాగిపోతున్నాయి. ఇక ఇంటింటికి నీరు అందించేందుకు జల్ జీవన్ మిషన్ సహా అనేక ప్రాజెక్టులు చురుకుగా సాగుతున్నాయి. ఇళ్ల నిర్మాణంతో పాటు ఇతర పథకాల పనులు చురుగ్గా సాగుతున్నాయి. ప్రజలు ఇప్పుడు మౌలిక సదుపాయాల. సమస్యలు లేకుండా ఉన్నారు.

::పరుగులు పెడుతున్న అమరావతి, అభివృద్ధి పనులు::

ఖజానాను అప్పుల పాలు చేసి.. వెళ్లిన జగన్ రెడ్డి నిర్వాకంతో.. మరో నాలుగైదేళ్ల పాటు ఏమీ చేయలేని పరిస్థితి ఉండేది . కానీ నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న చంద్రబాబు ఈ పరిస్థితిని వేగంగా చక్కదిద్దారు. అమరావతిని తెరపైకి తెచ్చారు. పనులు ప్రారంభించారు. ఇప్పుడు అరవై వేల కోట్లకుపైగా పనులు జరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల పనుల ఊపందుకున్నాయి. పోలవరం నిర్మాణం కూడా జోరుగా సాగుతోంది. నియోజకవర్గ గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు పనులు చేయించగలుగుతున్నారు.

::అమల్లోకి ఆకలి తీర్చే సంక్షేమం::

ఓటు బ్యాంక్ దృష్టితో నగదు బదిలీ పథకాలను అమలు చేయడం కాదు.. పూర్తి స్థాయిలో ఆకలితో ఉన్న వారికి ఆకలి తీర్చడం, సాయం అవసరమైన వారికి సాయం. చేయడం అసలైన సంక్షేమం. అలా చేయడం వల్లనే పథకాల డబ్బులకు న్యాయం చేసినట్లవుతుంది. టీడీపీ అధికారంలోకి రాగానే.. పండుటాకులకు పెన్షన్ పెంచారు. ఇప్పుడు ప్రతి నెలా నాలుగు వేలు అందుతోంది. అంటే ఏడాదికి నలభై ఎనిమిది వేలు వారికి అందాయి. అన్న క్యాంటీన్లు ప్రారంభమయ్యాయి. ఉచిత సిలిండర్ పథకం అమలు చేస్తున్నారు. ఈ రోజే ప్రతి విద్యార్థికి పదిహేను వేలు అందిస్తున్నారు.ప్రజలు అధికారం ఇచ్చింది అనుభవించడానికి.. దోచుకోవడానికి అన్నట్లుగా ఉన్న పాలనకు.. ప్రజల కోసమే అన్నట్లుగా ఉన్న పాలనకు.. ఏడాదిలోనే స్పష్టమైన తేడా కనిపించింది.

# మంత్రి పొంగులేటి హయంలో పాలేరు అన్నివిధాలా అభివృద్ధి...!

**- తిరుమలాయపాలెం మండల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి**

**- 137మందికి సుమారు రూ.45 లక్షలు విలువ చేసే చెక్కుల పంపిణీ**



ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), జూన్ 12: తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హయంలో పాలేరు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ గురువారం జరిగింది. 137 మందికి సుమారు రూ. 45లక్షలు విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరిచేర్చిందని పేర్కొన్నారు.

అలాగే మంత్రి పొంగులేటి కూడా పాలేరు నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నారన్నారు. విద్య, వైద్యం, రోడ్లు, విద్యుత్, తాగునీరు, సాగునీరు ఇలా వేటికి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడంలో ముందున్నారని తెలిపారు. తిరుమలాయపాలెం మండలానికి 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ఐటీఐ కళాశాల కూడా మంజూరైందని పేర్కొన్నారు. త్వరలోనే వీటి నిర్మాణం పూర్తిఅయ్యి మండల ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, రామసహాయం అరవింద్ రెడ్డి, జడల నగేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రాం రెడ్డి, తాటికొండ కిరణ్, లింగన్న, తవడబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాఠశాలల పునఃప్రారంభ దినోత్సవ వేడుకలు

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 12: నిర్మల్ జిల్లా లో ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యనందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఉపాధ్యాయులను ఆదేశించారు.మామడ మండలం కొరిటికల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో గురువారం పాఠశాల పునఃప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్కూల్ యూనిఫార్ములు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యతో పాటు, మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. విద్యార్థులు అభ్యాసంలో ఉత్తమంగా రాణించాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు. పత్రీ తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలనే చేర్పించాలని కోరారు. విద్యా ప్రమాణాల పెంపు కోసం జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని వివరించారు.



అనంతరం పాఠశాల ప్రాంగణంలో అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి అదనపు కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోశారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా విద్యాధికారి పి. రామరావు, ఉపాధ్యాయులు, అభివృద్ధి సమితి సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

# లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)జూన్12: ఈ నెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపినారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు.




రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు , ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది.

కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

# నిర్దేశించిన గడువులోగా ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేయండి..

**రెండు పడకల గదుల ఇళ్ల సముదాయాల్లో మౌలిక వసతులు కల్పన..**

**డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉండకుంటే రద్దు చేయండి..**

**ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం..**


పటాన్‌చెరు, జూన్ 12 (భారత శక్తి): రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గ్రౌండింగ్ అయిన యూనిట్లను నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని..డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పొంది.. వాటిని వినియోగించని వారి స్థానంలో అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పైన వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో తొలి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళను లబ్ధిదారులందరూ నిర్మించుకునేలా నిరంతరం సమీక్ష నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఏర్పడితే.. వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 45 రోజుల గడువులోగా నిర్మాణం పూర్తిచేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం పూర్తయి లబ్ధిదారులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాస ఉండకుండా ఖాళీగా ఉన్న ఇళ్లను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. వీటితో పాటు నోటరీ పేరుతో లబ్ధిదారులు తమ ఇళ్ళను విక్రయించినట్లు విచారణలో తేలితే వెంటనే రద్దు చేయాలని ఆదేశించారు. స్థానిక కోట కింద మిగిలిన ఇళ్లను సైతం అర్హులైన లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.అదే విధంగా నియోజకవర్గ పరిధిలో నిర్మాణ దశలో ఉన్న 5500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రత్యేకతను పూర్తి చేయాలని.



గృహ నిర్మాణ శాఖ ఎమ్ డి గౌతమ్ కు ఎమ్మెల్యే జిఎంఆర్ ఫోన్లో విజ్ఞప్తి చేశారు. వీటి నిర్మాణం పూర్తయితే నియోజకవర్గ పరిధిలోని అర్హులైన నిరుపేదలకు ఇళ్లను కేటాయించడం సాధ్యమవుతుందని తెలిపారు.కొల్లూరు, ఉస్మాన్ నగర్, అమీన్పూర్ , కర్దనూర్, నాగులపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. వ్యాపార సముదాయాలోని దుకాణాలను నోటిఫికేషన్ ద్వారా మాత్రమే కేటాయించాలని సూచించారు. దళారుల ప్రమేయం లేకుండా అర్హులకు మాత్రమే వీటిని అందించాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు నరసయ్య, పీడి చలపతిరావు, డిఈ రవీందర్, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కాళ్లకు రక్తం కొరత

నడుస్తున్నప్పుడు కాళ్లల్లో.. ముఖ్యంగా పిక్కల్లో ఒక మాదిరి నుంచి తీవ్రమైన నొప్పి. నడక ఆపేస్తే వెంటనే తగ్గిపోతుంది. మళ్లీ నడక మొదలెట్టగానే తిరిగి నొప్పి ఆరంభమవుతుంటుంది. కొన్నిసార్లు పాదం వేళ్లు రంగు మారి, నల్లగా అవ్వచ్చు. కాళ్ల వాపూ తలెత్తొచ్చు. పాదాల మీద పుండ్లూ పడుతుంటాయి. మలాములు, క్రీములు ఎన్ని రాసినా ఒక పట్టాన మానవు. నెలలు, ఏళ్ల కొద్దీ వేధిస్తూ వస్తుంటాయి. ఏమైందో తెలియక, చిట్కాలను, నాటు వైద్యాలను ఆశ్రయించేవారు ఎందరో. ఫలితం కనిపించక డాక్టర్లనూ మారుస్తుంటారు. ఇంతకీ ఈ సమస్యలకు కారణమేంటో తెలుసా? కాళ్లకు రక్త సరఫరా తగ్గటం. మనదేశంలో.. ముఖ్యంగా మధ్యవయసువారిలో తరచూ కనిపించే సమస్యే ఇది. కాబట్టి దీనిపై అవగాహన కలిగుండటం అవసరం.



మన శరీరం సజావుగా పనిచేయటానికి అన్ని అవయవాలకూ రక్తం సరిగా సరఫరా కావటం చాలా ముఖ్యం. రక్తనాళ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటేనే ఇది సాధ్యం. ఒకవేళ పూడికలతో రక్తనాళాల లోపలి మార్గం కుంచించుకున్నా, పూర్తిగా మూసుకున్నా చిక్కులు తప్పవు. కాలి రక్తనాళాల్లో ఇలాంటివి తలెత్తితే రకరకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇందుకు పొగ తాగటం, మధుమేహం దగ్గరి నుంచి పాత పుండ్ల వరకూ రకరకాల అంశాలు దోహదం చేస్తుంటాయి.

మధుమేహంతో మధుమేహం గలవారికి నాడులు, రక్తనాళాలు దెబ్బతినే ముప్పు ఎక్కువ. దీంతో పాదాలు తిమ్మిరెక్కినట్టు, సూదుల మీద నడుస్తున్నట్టు అనిపిస్తుంటుంది. వీటితో పాటు కొత్తగా నడుస్తున్నప్పుడు కాళ్లలో నొప్పి కూడా వస్తున్నట్టయితే రక్త సరఫరా గణనీయంగా తగ్గిపోయిందని అనుమానించాలి. మధుమేహం గల వారిలో రక్తనాళాల గోడల్లో నిరంతరం క్యాల్షియం, కొలెస్ట్రాల్ పోగుపడుతూ వస్తుంటుంది. ఇవి పూడికలుగా ఏర్పడటం వల్ల కాళ్లకు రక్త సరఫరా తగ్గుతుంది. కొన్నిసార్లు రక్తనాళం పూర్తిగా మూసుకుపోవచ్చు కూడా. ఇది తీవ్రమైన నొప్పికి దారితీస్తుంది.

**కాళ్లు ఉబ్బినా సంకేతమే**

సిరల ద్వారా చెడు రక్తం.. అంటే ఆక్సిజన్ మోతాదులు చాలా తక్కువగా ఉండే రక్తం గుండెకు చేరుకుంటుంది. అక్కడి నుంచి ఊపిరితిత్తులకు వెళ్లి, ఆక్సిజన్‌ను నింపుకొని తిరిగి గుండెకు వస్తుంది. ఇది ధమనుల ద్వారా అన్ని కణాలకు, అవయవాలకు సరఫరా అవుతుంది. ఇదో నిరంతర ప్రక్రియ. ఒకవేళ కాలి సిరల్లో అడ్డకుంలు ఏర్పడినా, కుంచించుకు పోయినా చెడు రక్తం పైకి చేరటం తగ్గుతుంది. దీంతో క్రమంగా ఉబ్బటం మొదలవుతుంది. తగిన చికిత్స తీసుకోకపోతే కాళ్లలో, పాదాల్లో నల్లటి మచ్చలు ఏర్పడతాయి. ఈ దశలో రక్త ప్రసరణను సరి చేయకపోతే పుండ్లకు దారితీస్తుంది.

**నడుంనొప్పి వస్తోందా?**

పొగ తాగేవారిలో, పొగాకు నమిలేవారిలో, మధుమేహం గలవారిలో కొందరు నడుస్తున్నప్పుడు వెన్నులో లేదా తొడలో నొప్పి పుడుతోందని చెబుతుంటారు. వీరిలో చాలా మందిలో కడుపు వద్ద బృహద్ధమని కుంచించు కోవటం లేదా మూసుకోవటం చూస్తుంటాం. ఈ ప్రధాన రక్తనాళం కుంచించుకున్నా, పూర్తిగా మూసుకున్నా వీపు కండరాలకు రక్త సరఫరా తగ్గుతుంది. దీంతో నడుం నొప్పి తలెత్తుతుంది. వీపు కండరాలకు రక్త సరఫరా తగ్గితే పాదాలకూ తగ్గుతుందని గుర్తించటం ముఖ్యం. ఇలాంటి పరిస్థితుల్లో నడుస్తున్నప్పుడు నడుం నొప్పితో పాటు పాదాల్లోనూ నొప్పి పుడుతుంది. ఫలితంగా పనులు, ఉద్యోగాలు చేయటం కష్టమవుతుంది.

**రక్తనాళ గోడల వాపుతోనూ..**

కొందరికి రక్తనాళాల గోడల్లో వాపు తలెత్తొచ్చు. దీంతో లోపలి మార్గం సన్నబడుతుంది. ఫలితంగా రక్త ప్రసరణ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. దీన్నే వ్యాస్కులైటిస్ అంటారు. రక్త ప్రసరణ మెరుగవ్వటానికి సమయానికి తగు చర్యలు తీసుకోకపోతే పాదం వేళ్ల చర్మం రంగు మారుతుంది. చివరికి నల్లగా అవుతుంది. ఎందుకంటే రక్త సరఫరా కాకపోవటం వల్ల వేళ్లు కుళ్లిపోతాయి (గ్యాంగ్రీన్). ఇది ఆడవారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. దీనికి సాధారణంగా మన రోగనిరోధక శక్తి పొరపాటున మన మీదే దాడి చేయటం వల్ల తలెత్తే స్క్లీరోడెర్మా జబ్బు కారణమవుతుంటుంది.

**తీవ్రమైన కొద్దీ ఇబ్బందీ..**

నడుస్తున్నప్పుడు పాదాలు జలదరించినట్టు అనిపిస్తోందా? సిగరెట్లు, బీడీలు కాల్చే అలవాటు కూడా ఉందా? లేదా గుట్కా, జర్దా వంటివి నములుతుంటారా? అయితే పాదాలకు రక్త సరఫరా తగ్గటం మొదలైందనే అర్థం. నడుస్తున్నప్పుడు పిక్కల్లో నొప్పి వస్తోందంటే కాళ్లకు గణనీయంగా రక్త ప్రసరణ తగ్గిందనే అనుకోవాలి. కూర్చున్నప్పుడు లేదా పడుకున్నప్పుడు పాదాలు నొప్పి పుడుతున్నాయంటే సమస్య ప్రమాదకర స్థితికి చేరినట్టే. పాదాలకు 90% వరకూ రక్త ప్రసరణ తగ్గిందనే భావించాల్సి ఉంటుంది. పరిస్థితి అలాగే కొనసాగితే వేళ్లు, పాదాలకు రక్త సరఫరా నిలిచిపోయి, ఆ భాగాలు కుళ్లిపోయే (గ్యాంగ్రీన్) ప్రమాదముంది. దీనికి సరైన చికిత్స తీసుకోకపోతే ఆయా భాగాలను తొలగించాల్సి వస్తుంది కూడా.

**పాత పుండూ**

రోడ్డు ప్రమాదాల్లో కాళ్లు, పాదాలు విరగటం తరచూ చూస్తుంటాం. చికిత్స తీసుకున్నాక ఎముకలు బాగానే అతుక్కుంటాయి. కానీ ఎముకలకు పక్కనుండే రక్తనాళం అతుక్కునే క్రమంలో లోపలి మార్గం సన్నబడొచ్చు. కొన్నిసార్లు పూర్తిగానూ మూసుకోవచ్చు. దీంతో రక్తనాళంలో రక్త ప్రసరణ తగ్గిపోయి నొప్పి, జలదరించటం వంటి లక్షణాలు తలెత్తొచ్చు. రక్త సరఫరా పూర్తిగా నిలిచిపోతే వేళ్లు లేదా పాదం నల్లబడే ప్రమాదముంది. చర్మం నల్లబడిందంటే గ్యాంగ్రీన్‌కు సంకేతమనే భావించాల్సి ఉంటుంది.

**ఎలా గుర్తిస్తారు?**

కాళ్లకు రక్త సరఫరాను తెలుసుకోవటానికి డాప్లర్ పరీక్ష కీలకం. ఇందులో రెండు రకాలున్నాయి. 1. ఆర్టీరియల్ డాప్లర్ పరీక్ష. ఇది కాళ్లకు మంచి రక్తాన్ని సరఫరా చేసే ధమనులను పరిశీలిస్తుంది. 2. వీనస్ డాప్లర్ పరీక్ష. ఇది కాళ్ల నుంచి చెడు రక్తాన్ని పైకి చేరవేసే సిరల్లో రక్త సరఫరా తీరును తెలియజేస్తుంది. వీటితో రక్త సరఫరా తగ్గిందా? పూడికలు ఏర్పడ్డాయా? అనేవి తెలుస్తాయి. ఒకవేళ డాప్లర్ పరీక్షలో రక్తనాళం పూర్తిగా మూసుకున్నట్టు తేలితే కాళ్లకు సీటీ యాంజియోగ్రఫీ చేయాల్సి ఉంటుంది. ఇందులో పూడిక తీవ్రతతో పాటు రక్తనాళంలో ఎంత రక్తం సరఫరా అవుతుందో కూడా బయటపడుతుంది. అలాగే గుండె పనితీరును తెలుసుకోవటానికి, గుండె గదిలో రక్తం గడ్డలు లేవని తేల్చుకోవటానికి ఈసీజీ పరీక్ష కూడా చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే గుండె గదుల్లోని రక్తం గడ్డలు కాళ్లలోకి చేరుకునే ప్రమాదముంది.

**చికిత్స ఏంటి?**

కాలి రక్తనాళాలు సంకోచించినా, పూర్తిగా మూసుకున్నా వెంటనే వ్యాస్కులర్ సర్జన్‌ను సంప్రదించాలి. సమస్య తీవ్రతను బట్టి చికిత్సను నిర్ణయిస్తారు. రక్తాన్ని పలుచగా, రక్తనాళాలు విప్పారేలా చేసే మందులు.. కొలెస్ట్రాల్‌ను తగ్గించే మందులు, నొప్పి మందులు మేలు చేస్తాయి. వీటితో ఫలితం కనిపించకపోతే సర్జరీ అవసరమవుతుంది. రక్తనాళంలో కొద్దిభాగంలోనే పూడికలుంటే స్టెంటు వేయటం ద్వారా పాదాలకు తిరిగి సరఫరా పుంజుకుంటుంది. ఒకవేళ పూడిక పొడవుగా ఉంటే బైపాస్ సర్జరీ అవసరమవుతుంది. ఇందులో వేరే చోటు నుంచి రక్తనాళాన్ని తెచ్చి, పూడికకు అటూ ఇటూ అతికిస్తారు. దీంతో రక్త సరఫరా మెరుగవుతుంది. అయితే వయసు, సమస్య తీవ్రత, అప్పటికే ఉన్న ఇతరత్రా జబ్బులను పరిగణనలోకి తీసుకొని చికిత్సను నిర్ణయిస్తారని గుర్తించాలి. ఆసుపత్రికి వెళ్లే ముందే అక్కడ ఎల్లవేళలా వ్యాస్కులర్ సర్జన్ అందుబాటులో ఉన్నారో, లేదో చూసుకోవాలి. డాప్లర్, సీటీ పెరిఫెరల్, ఎంఆర్ యాంజియోగ్రఫీ పరీక్షలు అందుబాటులో ఉన్నవే ఎంచుకోవాలి. అన్నింటికన్నా ముఖ్యంగా స్టెంట్ వేయటానికి డీఎస్ఏ (డిజిటల్ సబ్‌ట్రాక్షన్ యాంజియోగ్రఫీ) ల్యాబ్.. సర్జరీకి అవసరమైన సాధనాలు, యంత్రాలు గల అధునాతన ఆపరేషన్ గది ఉందో లేదో చూసుకోవాలి.

# ఆఫీస్ పనే హాయి

కొవిడ్-19 అనంతరం ఇంటి నుంచి పనిచేసే విధానం ప్రాచుర్యం పొందింది. అయితే మానసిక ఆరోగ్యం విషయంలో ఆఫీస్‌కు వెళ్లి పనిచేయటమే మంచి మార్కులు కొట్టేస్తోంది. వ్యక్తిగత, ఆఫీసు వ్యవహారాల మధ్య సమతుల్యతకు.. ఒత్తిడి తగ్గటానికి ఇంటి నుంచి పని విధానం ఉపయోగపడుతుందని చాలామంది భావిస్తుంటారు. కానీ అమెరికాకు చెందిన సేపియన్స్ ల్యాబ్స్ నిర్వహించిన తాజా అధ్యయనంలో దీనికి విరుద్ధంగా ఫలితాలు వెలువడ్డాయి. ఆఫీసులో తోటి ఉద్యోగుల మధ్య మంచి సంబంధాలు ఏర్పరచుకోవటం, చేస్తున్న పని మీద గర్వపడటం కూడా మానసిక ఆరోగ్యానికి ముఖ్యమని



బయటపడింది. మొత్తం 65 దేశాలకు చెందిన 54,831 మంది ఉద్యోగుల నుంచి సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఈ విషయాన్ని గుర్తించారు. మనదేశంలో ఆఫీసుల్లో అధిక పని భారం, మానసిక ఒత్తిడి, విష సంస్కృతి చర్చనీయాంశంగా మారిన తరుణంలో తాజా అధ్యయన ఫలితాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మానసిక ఆరోగ్యం విషయంలో ఎలాంటి ఉద్యోగం చేస్తున్నారనేది కాదు.. సహోద్యోగులతో సంబంధాలు, గర్వభావన, పని ఉద్దేశం ప్రముఖ స్థానంలో నిలుస్తున్నాయని అధ్యయనం పేర్కొంటోంది. సహోద్యోగులతో సత్సంబంధాలు లేకపోవటం, చేస్తున్న పని పట్ల అంత గర్వభావన లేకపోవటం మూలంగా తీవ్రమైన వేదన, నిరాశ, నిరుత్సాహం, తాము దేనికీ పనికిరామని అనుకోవటం వంటి భావనలకు దారితీస్తున్నాయని వివరిస్తోంది. సహోద్యోగులతో మంచి సంబంధాలు లేకపోవటానికీ మానసిక వేదనకు మధ్య సంబంధం మనదేశంలో మరింత బలంగా ఉంటున్నట్టూ వెల్లడైంది. ప్రపంచ వ్యాప్తంగా ఒంటరి పనిచేయటం కన్నా బృందంతో కలిసి పనిచేస్తేనే మానసిక ఆరోగ్యం మరింత మెరుగ్గా ఉంటుండటం విశేషం.

# వారానికో ఇన్సులిన్ ఇంజెక్షన్

మధుమేహం గలవారిలో కొందరికి ఇన్సులిన్ ఇంజెక్షన్లు అవసరమవుతుంటాయి. వీటిని రోజూ కాకుండా వారానికోసారి తీసుకునే వీలుంటే? చాలా బాగుంటుంది కదా. ఇలా వారానికోసారి తీసుకునే ఎఫ్సిటోరా అనే కొత్తరకం ఇన్సులిన్ ఇంజెక్షన్ కూడా రోజూ తీసుకునే డెగ్లూడెక్ ఇన్సులిన్ ఇంజెక్షన్ మాదిరిగానే సురక్షితం, సమర్థమని మూడు ప్రయోగ పరీక్షల ఫలితాలు సూచిస్తున్నాయి. ఒక ప్రయోగపరీక్షలో టైప్2 మధుమేహం గలవారిలో ఎఫ్సిటోరా సురక్షత, సామర్థ్యాన్ని డెగ్లూడెక్‌తో పోల్చి చూశారు. మొత్తం



928 మందిని ఎంచుకొని 52 వారాల పాటు పరిశీలించారు. 3 నెలల గ్లూకోజు సగటును తెలిపే హెచ్‌బీఏ1సీ మోతాదులు డెగ్లూడెక్‌తో 8.24% నుంచి 7.05 శాతానికి తగ్గగా.. ఎఫ్సిటోరాతో 8.21% నుంచి 6.97 శాతానికి తగ్గాయి. డెగ్లూడెక్ తీసుకున్నవారిలో ఆరు సార్లు గ్లూకోజు మోతాదు మరీ తక్కువకు పడిపోగా (హైపోగ్లైసీమియా), ఎఫ్సిటోరాతో అలాంటి సంఘటనలేవీ కనిపించలేదు. రోజూ ఇన్సులిన్ ఇంజెక్షన్ తీసుకోవటంలో చాలామంది ఇబ్బందులు పడుతుంటారు. కొన్నిసార్లు మరచిపోతుంటారు కూడా. ఇలాంటివారికి ఎఫ్సిటోరా మంచి ప్రత్యామ్నాయం కాగలదని, క్రమం తప్పకుండా ఇన్సులిన్ తీసుకోవటానికి తోడ్పడగలదని భావిస్తున్నారు. మరో ప్రయోగ పరీక్షలో టైప్ 1 మధుమేహం గలవారి మీద ఈ రెండు ఇంజెక్షన్ల ప్రభావాలను విశ్లేషించారు. ఇవి రెండూ హెచ్‌బీఏ1సీని ఒకేలా తగ్గిస్తున్నప్పటికీ.. డెగ్లూడెక్‌తో పోలిస్తే ఎఫ్సిటోరాతో ఎక్కువసార్లు హైపోగ్లైసీమియా తలెత్తినట్టు తేలింది. ఈ పరిస్థితిని తగ్గించటానికి పరిశోధకులు ప్రయత్నిస్తున్నారు. ఇది సఫలమైతే టైప్1 మధుమేహులకూ వారానికోసారి తీసుకునే ఇన్సులిన్ ఇంజెక్షన్ అందుబాటులోకి రాగలదు.

# తీవ్ర పార్కిన్సన్స్‌కు కొత్త చికిత్స



బాగా ముదిరిన పార్కిన్సన్స్ జబ్బుకు కొత్త చికిత్స అందుబాటులోకి వచ్చింది. సంప్రదాయ మందులు, శస్త్రచికిత్సతో ఫలితం కనిపించనివారి కోసం రూపొందించిన దీనికి అమెరికా ఎఫ్‌డీఏ తాజాగా అనుమతించింది. పంపు మాదిరిగా ఉండే ఇది చర్మం కింది నుంచి నిరంతరం మందులను ఒంట్లోకి చేరవేస్తుంది. పార్కిన్సన్స్ ముదురుతున్నకొద్దీ మాత్రలు అంత సమర్థంగా పనిచేయవు. ఇలాంటివారికిది ఒక ప్రత్యామ్నాయం కాగలదని భావిస్తున్నారు. మెదడులో విడుదలయ్యే డొపమిన్ రసాయనం కదలికలు, జ్ఞాపకశక్తి, మూడ్ వంటి వాటిని నియంత్రించటానికి తోడ్పడుతుంది. ఇది తగినంతగా విడుదల కాకపోవటమే పార్కిన్సన్స్‌కు మూలం. ఇందులో తల, చేతుల వంటి భాగాలు వణకటం.. కదలికలు నెమ్మదించటం, కండరాల బిగువు, శరీరం తూలటం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. ఇవి రోజులో వస్తూ పోతుంటాయి. అంటే కొంతసేపు అదుపులో ఉండొచ్చు, కొన్నిసార్లు మళ్లీ తిరిగి రావొచ్చు. పార్కిన్సన్స్ జబ్బు క్రమంగా ముదురుతూ వస్తుంటుంది. మరీ ముదిరితే లక్షణాలను నియంత్రించటం చాలా కష్టమవుతుంది. రోజువారీ పనులూ చేసుకోలేరు. ఇలాంటివారికి రెండు మందులతో కూడిన కొత్త చికిత్స బాగా ఉపయోగపడుతుంది. మెదడులో డొపమిన్ పెరగటానికి తోడ్పడే ఇది 24 గంటల వరకు లక్షణాలను అదుపులో ఉంచుతుంది. రోజంతా మాత్రలు మింగాల్సిన పనుండదు. సర్జరీ అవసరం లేకుండా రోజంతా లక్షణాలను అదుపులో ఉంచుకోవచ్చు.

# పిల్లల్లో హ్రస్వదృష్టి సునామీ

ప్రపంచవ్యాప్తంగా చిన్న పిల్లల్లో, యుక్తవయసువారిలో హ్రస్వదృష్టి (మయోపియా) సునామీలా విరుచుకుపడుతోంది. వీరిలో ప్రతి ముగ్గురిలో ఒకరు ఈ దృష్టి దోషం గలవారేనని, 2050 కల్లా వీరి సంఖ్య 74 కోట్లకు చేరుకోవచ్చని తాజా అధ్యయనం పేర్కొంటోంది. హ్రస్వదృష్టి గలవారికి దూరంగా ఉన్నవి స్పష్టంగా కనిపించవు. ఇది సాధారణంగా చిన్న వయసులోనే మొదలవుతుంది. వయసు పెరుగుతున్నకొద్దీ ఎక్కువవుతుంది. దీని తీవ్రతను గుర్తించటానికి చైనాలోని సన్ యట్-సెన్ యూనివర్సిటీ పరిశోధకులు 2023, జూన్ వరకు ప్రచురితమైన 276 అధ్యయనాలను పరిశీలించారు. వీటిల్లో పాల్గొన్న 5-19 ఏళ్లకు చెందిన 54 లక్షల మందిని పరిశీలించి, హ్రస్వదృష్టి గల 19 లక్షల మంది వివరాలను విశ్లేషించారు. 1990-2000 సంవత్సరాల మధ్యలో 24 శాతంగా ఉన్న హ్రస్వదృష్టి 2001-10కి వచ్చేసరికి 25 శాతానికి పెరిగింది. అదే 2011-19 మధ్యలో 30 శాతానికి, 2020-23లో 36 శాతానికి ఎగబాకింది. ఈ సమస్య 1990-2023 మధ్యకాలంలో మూడు రెట్ల కన్నా ఎక్కువగా పెరిగింది. సంపన్న దేశాలతో పోలిస్తే అల్ప, మధ్య ఆదాయ దేశాల్లో ఇది గణనీయంగా ఎక్కువ కావటం గమనార్హం. బాలికలు, తూర్పు ఆసియా వాసులు, పట్టణ ప్రాంతాల్లో నివసించేవారిలో ఇంకాస్త అధికంగా ఉంటోంది కూడా. మొత్తమ్మీద సుమారు మూడింట ఒక వంతు మంది పిల్లలు హ్రస్వదృష్టితో బాధపడుతున్నారని పరిశోధకులు చెబుతున్నారు. బాలుర కన్నా ముందుగా యుక్తవయసుకు చేరుకోవటం, ఆరుబయట ఎక్కువసేపు గడపకపోవటం వంటివి బాలికల్లో హ్రస్వదృష్టి పెరగటానికి దోహదం చేస్తుండొచ్చని భావిస్తున్నారు. దీన్ని తగ్గించటానికి పిల్లలను మరింత శారీరక శ్రమ చేసేలా ప్రోత్సహించాలని.. మొబైల్‌ఫోన్లు, ట్యాబ్‌ల వంటివి చూసే సమయాన్ని తగ్గించాలని సూచిస్తున్నారు.



Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Published at D.No. 42-4-61/A2,Bhavani Residency,FFB,2nd Lane , Ramarajuvari veedi, Ramakrishnapuram, Vijayawada - 520011, Andhra Pradesh,Printed at Sri Muktheswara Publications, D.No. 29-23-11, Thadepalli Vari Veedi, Surya Rao Peta, Vijayawada - 520002, Andhra Pradesh. Fax: 040-24054446, Cell:9440265569
Email: bharathasakti@gmail.com, RNI APTEL/2010/36743, Editor: Kesaram Penta Reddy